ప్రజాశక్తి
ఆదివారం 11 జూన్ 2023 | 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఆ ఇద్దరి

రాజకీయ మంత్రాంగం

- వైసిపిలో బాలినేని, కరణం వ్యూహంపైనే చర్చ
- భవిష్యత్‌లో ఉమ్మడి జిల్లా రాజకీయాలను శాసించనున్నారా?



ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఆ ఇద్దరూ.. ప్రస్తుతం జిల్లా రాజకీయాల్లో సీనియర్ ఎమ్మెల్యేలు. జిల్లా రాజకీయాల్లో అవకాశం ఉన్నపుడల్లా అన్ని వ్యవహారాల్లో చక్రం తిప్పారు. ఆటుపోట్లను ఎదుర్కొన్నారు. అవరోధాలను అధిగమించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల్లోనూ వీరిద్దరూ కీలకపాత్రలోనే ఉన్నారు. వీరే మాజీ మంత్రి బాలినేని, సీనియర్ నేత కరణం బలరాం. ప్రస్తుతం వీరిద్దరి పయనం ఏమిటి? వీరి ఆలోచనలు ఏమిటి? వీరి వ్యూహం ఏమిటో అంతుచిక్కక వైసిపి ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలు తర్జనభర్జన పడుతున్నారు. వీరి రాజకీయ మంత్రాంగంపైనే అందరూ దృష్టి సారించారు. ఇటీవల జిల్లాలో పాలకపక్షంలో చోటుచేసుకున్న రాజకీయ పరిణామాలు ఆ పార్టీ భవిష్యత్‌ను కొంత గంగరగోళంలోనే పడేశాయి. బాలినేని శ్రీనివాసరెడ్డి అధిష్టానంలో కొందరు తనకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని ఆరోపణలు గుప్పించడం.. తర్వాత సిఎం జగన్‌తో భేటీలు కావడం వంటి పరిణామాలు జరిగిపోయాయి. అయినా జిల్లా రాజకీయాల్లోనూ, బాలినేని రాజకీయ భవితవ్యం పైనా స్పష్టత రాలేదు. ఆయన మౌనంగానే ఉన్నారనే చర్చ సాగుతోంది. కారణం జిల్లాలో ముఖ్యంగా ఒంగోలు పార్లమెంటు అభ్యర్థిపై సిఎం జగన్ తీసుకున్న నిర్ణయం.. దాన్ని విభేదిస్తూ బాలినేని ఎంచుకున్న వ్యూహమే ప్రస్తుత అస్పష్ట రాజకీయాలకు కారణమంటున్నారు. ఈ తరుణంలో బాలినేని ఓ దశలో ఒంటరిగా మారారు. అప్పుడు సీనియర్ నేత కరణం బలరాం తెరచాటు అండగా నిలిచారు. కరణంను పార్టీలోకి తీసుకునే క్రమంలోనూ బాలినేని పాత్రే కీలకంగా ఉంది. చీరాల రాజకీయాల్లో ఇప్పుడు కరణం కుటుంబం పోషించే పాత్రకు బాలినేని సహకారం కీలకంగా ▶ 3లో

కిడ్నాప్‌ల వెనుక

సూత్రధారులెవరు?

- గడిచిన రెండు నెలల్లో ముగ్గురు కిడ్నాప్, విడుదల
- బాధితుల్లో విఆర్‌ఒ కూడా..
- భూములు, ఆర్థిక లావాదేవీలే కారణం!
- నిందితులను పట్టుకోవడంలో పోలీసుల వైఫల్యం
- ఎస్‌పిని ఆశ్రయించినా ఫలితం శూన్యం



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

పర్చూరు నియోజకవర్గం.. ముఖ్యంగా చినగంజాం మండలంలో వరుస కిడ్నాప్ ఘటనలు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గత రెండు నెలల్లో రెండు కిడ్నాప్ ఘటనలు చోటుచేసుకున్నాయి. ఓ ప్రైవేటు ఉద్యోగి, అతడి సోదరుడితో పాటు విఆర్‌ఒ సైతం కిడ్నాప్ బాధితులుగా ఉండటం మరింత ఆందోళన కలిగిస్తోంది. సాధారణంగా ఎక్కడన్నా కిడ్నాప్ విషయం తెలియగానే పోలీసులు ఉరుకులు పరుగులు పెడుతుంటారు. కొన్ని గంటల్లోనే కిడ్నాప్ చేసిన ఘటనలు కూడా ఉన్నాయి. నిందితులను జైళ్లకు కూడా పంపారు. కానీ చినగంజాం మండలంలో కిడ్నాప్‌ల విషయంలో మాత్రం పోలీసు ఉన్నతాధికారులు విచారణకు ఆదేశించి.. మమ అనిపించారు. విఆర్‌ఒను కిడ్నాప్ చేసి.. చిత్రహింసలు పెట్టినా.. ఈ కిడ్నాప్‌ల వెనుక అసలు సూత్రధారులెవరో ఇంతవరకు కనిపెట్టలేదు. అధికార పార్టీ ముఖ్య నేతలే ఈ కిడ్నాప్‌ల వెనుక ఉన్నారనే చర్చ పర్చూరు నియోజకవర్గంలో జోరుగా జరుగుతోంది.

చీరాల పట్టణం, బోస్‌నగర్‌కు చెందిన కత్తుల ఉదయ్ రేవంత్ చినగంజాంలోని క్రిష్టల్ హాండా షోరూమ్ బ్రాంచ్ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్నాడు. ఈ షోరూం పర్చూరు వైసిపి ముఖ్యనేతకు చెందిన బంధువుది. అక్కడ కొన్ని అవకతవకలు చోటుచేసుకున్న నేపథ్యంలో రేవంత్‌పై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో రేవంత్ అక్కడ ఉద్యోగం మానేసి.. వేరే ప్రాంతంలో ఉంటున్నాడు. అవకతవకలకు సంబంధించిన నగదు వసూలు కోసం రేవంత్ అందుబాటులో లేకపోవడంతో ▶ 2లో



విఆర్‌ఒ ఒంటిపై కిడ్నాపర్లు చేసిన గాయాలు

సముద్రంలో ఈతకు వెళ్లి..

ఇద్దరు యువకులు మృతి

▶ 3లో



జేసుదాసు (ఫైల్) సుదర్శన్ (ఫైల్)

సొసైటీ గోడౌన్ స్థలం

ఆక్రమణకు యత్నం

- మదరసా నిర్మాణం పేరుతో కాజేసే కుట్ర
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం



ఆక్రమణకు సిద్ధం చేసిన స్థలం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

సాక్షాత్తు 60 ఏళ్లుగా ఉన్న సొసైటీ గోడౌన్‌ను తొలగించి భూ ఆక్రమణకు తెర లేపారు. అధికారపార్టీ నేతలు. ఆక్రమణలపై కనీస చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న సొసైటీ అధికారుల తీరు పట్ల ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. భట్టిప్రోలు వ్యవసాయ సహకార పరపతి సంఘానికి అద్దేపల్లి మునసబ్ బజారులో ఉన్న గోడౌన్‌ను గత నెలలో అధికార పార్టీ నాయకులు అక్రమంగా తొలగించి.. దానిలో ఉన్న ఇనుప గడ్డర్లు, రేకులు అమ్ముకుని సొమ్ము చేసుకున్నారు. విషయం తెలుసుకున్న సొసైటీ సిఇఒ అందుకు బాధ్యులైన వారిపై ఎలాంటి ఫిర్యాదూ చేయకుండా ఆ స్థలంలో బోర్డును మాత్రమే ఏర్పాటు చేయించారు. కానీ ఆక్రమణదారులు మరోమారు ఆ బోర్డును కూడా తొలగించి భూమిని ఆక్రమించి.. చదును చేశారు. ఈ విషయం మీడియాలో రావటంతో మదరసా నిర్మాణానికి ఆక్రమణదారులు సిద్ధమయ్యారు. సుమారు 65 ఏళ్ల క్రితం రైతుల ప్రయోజనాల కోసం నిర్మించిన గోడౌన్ స్థానంలో మదరసా నిర్మాణం చేపట్టటం ఏమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. ఈ మేరకు భూకబ్జాదారులు సొసైటీ గోడౌన్ స్థలంలో రెండు సెంట్ల భూమిలో నిర్మాణానికి ప్లానింగ్ ▶ 3లో

ఖాళీ చేస్తారా..కంపులోనే ఉంటారా.!

- కూరగాయల మార్కెట్‌లో.. నాలుగు రోజులుగా నిలిచిన పారిశుధ్య పనులు
- పేరుకుపోయిన చెత్త, కూరగాయల వ్యర్థాలు
- భరించలేని దుర్వాసనతో... అల్లాడుతున్న జనం, వ్యాపారులు
- మార్కా'పుర' పాలకుల తీరుపై పెరుగుతున్న వ్యతిరేకత



కూరగాయల మార్కెట్ వద్ద పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కా'పుర' పాలకుల తీరుపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 'శ్రీ అచ్యుత రామశేషయ్య మెమోరియల్ కూరగాయాల మార్కెట్' ఆవరణలో పారిశుద్ధ్య పనులు గత నాలుగు రోజులుగా నిలిపివేయడం చర్చనీయాంశంగా మారింది. గుడ్‌విల్ యాక్షన్ కింద నూతనంగా నిర్మించే కూరగాయల మార్కెట్ గదులు అద్దెకు తీసుకునేందుకు వ్యాపారులు ముందుకు రాలేదు. దీన్ని మనసులో పెట్టుకుని మార్కా'పుర' పాలకులు పారిశుద్ధ్య పనులను మార్కెట్‌లో నిలిపివేయాలని అధికారులకు హుకుం జారీ చేశారు. దీంతో నాలుగు రోజులుగా పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడంతో కూరగాయల మార్కెట్ ప్రాంగణంలో జనం తిరగలేనంతగా కంపు కొడుతోంది. కూరగాయల వ్యాపారులు ఖాళీ చేస్తారా... కంపులోనే ఉంటారా.? అన్నట్లుగా పాలకులు వ్యవరిస్తున్న తీరుపై కూరగాయాల వ్యాపారులతో పాటు ప్రజల్లోనూ వ్యతిరేకత వ్యక్తమవుతోంది.

మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలో కూరగాయల మార్కెట్ పట్టణ నడిబొడ్డున ఉంది. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా అందరికీ అందుబాటులో ఉంది. ప్రధాన కూడలి కావడంతో కూరగాయల మార్కెట్ ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో మున్సిపాలిటీ ఆదాయాన్ని పెంచుకోవాలనేది పాలకుల ఆలోచన. కూరగాయల మార్కెట్‌ను మాత్రం తర్లుపాడు రోడ్డులోని వాటర్ ట్యాంకు వద్ద నిర్మించాలని తలపెట్టారు. నూతన మార్కెట్ నిర్మాణం కోసం... షాపింగ్ కాంప్లెక్స్ ర్మాణం కోసం ప్రభుత్వ నిధులు ఏమీ మంజూరు కాలేదు. వీటి నిర్మాణం వ్యాపారుల భాగస్వామ్యంతో నిర్మించాలనుకున్నారు. గుడ్ విల్ యాక్షన్ క్రింద అవసరమైన గది నిర్మాణానికి అయ్యే ఖర్చును వ్యాపారులే భరించేలా నిర్ణయించారు. షాపింగ్ కాంప్లెక్స్‌తో పాటు నూతనంగా నిర్మించాలనుక్ను కూరగాయల మార్కెట్ కోసం వేలం పాటలు ఇటీవలే నిర్వహించారు. కానీ ఆశించిన స్థాయిలో ఎవరూ వేలం పాటలో పాల్గొనలేదు. దీంతో ఆ ప్రక్రియ నిలిచిపోయింది. వాస్తవంగా కూరగాయల మార్కెట్‌లో కొనసాగుతున్న వ్యాపారల్లో ఎక్కువగా మధ్య తరగతికి చెందిన వారే. అలాంటి వారు కనీసం రూ.6 లక్షలు తగ్గకుండా అద్దె గది కోసం చెల్లించాలంటే ఆర్థిక శక్తి సరిపోదు. ప్రభుత్వ నిధులతో నిర్మించి ఎవరికి సరిపడే గదిని ప్రభుత్వం వారే నిర్మించి ఇస్తే అద్దె రూపంలో నెలనెలా చెల్లించుకునేందుకు ఎవరికీ ▶ 3లో

కిడ్నాప్‌ల వెనుక సూత్రధారులెవరు?

(మొదటిపేజీ తరువాయి)

చీరాల ప్రైవేట్ వైద్యశాలలో పనిచేస్తున్న అతని సోదరుడు తేజ వెంకటసాయిని ఏప్రిల్ 12న కొందరు కిడ్నాప్ చేశారు. అతని ద్వారా రేవంత్ గుళ్లాపల్లిలో ఉన్నట్లు తెలుసుకుని అతన్ని కూడా కిడ్నాప్ చేసి.. వేటపాలెం మండలం కటారివారిపాలెం వద్ద ఉన్న క్రిష్టల్ ఆక్వా మెరైన్ హేచరీస్ కంపెనీలో నిర్బంధించి కొట్టి.. కొన్ని పేపర్లపై సంతకాలు పెట్టించుకున్నారు. మరుసటి రోజు చినగంజాం పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరినీ అప్పజెప్పారు. తన ఇద్దరు కుమారుల కిడ్నాప్ విషయమై వీరి తల్లి భాగ్యలక్ష్మి చీరాల వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. షోరూమ్‌లో జరిగిన అవకతవకలపై చినగంజాం పోలీసులు రేవంత్ సోదరులపై కేసునమోదు చేయడంతో వారు జైలుపాలై.. కోర్టు నుంచి బెయిల్ తీసుకున్నారు. తిరిగి మే నెల 31న రేవంత్ తన ఇంటిలో ఉన్న సమయంలో కొందరు వ్యక్తులు వచ్చి మళ్లీకు కిడ్నాప్‌కు యత్నించారు. ఇంటిలోని వారు, చుట్టుపక్కల వారు రావడంతో.. వచ్చినవారు గొడవపడి వెళ్ళిపోయారు. ఈ నేపథ్యంలో తల్లి భాగ్యలక్ష్మి జిల్లా ఎస్‌పి వకుల్‌జిందాల్‌కు ఫిర్యాదు చేశారు. ఎస్‌పి విచారణకు ఆదేశించారు. మార్టూరు పోలీస్‌స్టేషన్‌లో రెండు రోజుల క్రితం రేవంత్, వెంకటసాయి తేజ అతని తల్లి, మరొకరిపై కేసు నమోదైంది. మార్టూరులోని క్రిష్టల్ హోండా షోరూమ్ బ్రాంచ్ మేనేజర్ ఫిర్యాదు మేరకు అక్కడి 12 మోటారు సైకిళ్ల అమ్మకాల్లో ఏజెంట్‌గా పని చేసిన రేవంత్ అవకతవకలకు పాల్పడ్డారని మొత్తం కుటుంబసభ్యులపై కేసు నమేదు చేశారు. ఇంకొల్లులో కూడా క్రిష్టల్ హోండా షోరూమ్ బ్రాంచ్ ఉన్న నేపథ్యంలో అక్కడ కూడా రేవంత్ కుటుంబసభ్యులపై కేసు నమోదు చేయించే యత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు భాధితులు దిక్కుతోచని స్థితిలో పోలీసు ఉన్నతాధికారులకు, వైసిపి పెద్దలకు ఫిర్యాదు చేశారు.

విఆర్‌ఒ కిడ్నాప్..చిత్రహింసలు..

చినగంజాం మండలం పెదగంజాంలో గ్రామ రెవెన్యూ అధికారిగా పని చేస్తున్న ఏవి సుబ్రమణ్యకుమార్‌ను గుర్తు తెలియని వక్తులు వారం రోజుల క్రితం కిడ్నాప్ చేశారు. 216 జాతీయ రహదారిలో కడవకుదురు వద్ద ఉన్న హొటల్‌లో భోజనం చేస్తున్న సమయంలో ఈ కిడ్నాప్ జరిగింది. సదరు విఆర్‌వోను బంధించి చిత్రహింసలు పెట్టి.. అతని బంధువుల ద్వారా కొంత నగదు, ఖాళీ చెక్కులపై సంతకాలు పెట్టించుకొని వదిలిపెట్టారు. సమగ్ర భూసర్వే జరుగుతున్న నేపథ్యంలో చినగంజాం సముద్ర తీరప్రాంతంలో వందల ఎకరాలు ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు వెలుగుచూస్తున్నాయి. ఇక్కడ అధికార పార్టిలో రెండు గ్రూపులుగా ఉన్నవారు ఈ భూముల అన్యాక్రాంతం కోసం పావులు కదుపుతున్నారు. సదరు విఆర్‌వో గత కొంతకాలంగా భూములకు ఇచ్చిన పాస్ పుస్తకాల వివరాలకు సంబంధించి సమాచారం తీసుకున్నట్లు చెబుతున్నారు. అధికార పార్టీలోని వారు సదరు విఆర్‌వో సహకారంతో భూములు పొందినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇక్కడ లక్షల రూపాయల నగదు చేతులు మారినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే విఆర్‌ఒ కిడ్నాప్ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తుల చేతిలో కిడ్నాప్‌కు గురై.. చిత్రహింసలు అనుభవించి.. ప్రాణాలతో బయటపడ్డ విఆర్‌వో పోలీసులకు ఫిర్యాదు చేశారు. జిల్లా ఎస్‌పి విచారణకు ఆదేశించారు. ఇంకొల్లు సిఐ దర్యాప్తు చేస్తున్నారు. ప్రస్తుతం పర్చూరు నియోజకవర్గంలో అధికార పార్టీ ముఖ్యనేత కనుసన్నల్లో పోలీస్ యంత్రాంగం పనిచేస్తోందనే చర్చ నడుస్తోంది. దీంతో భాధితులు తమకు అన్యాయం జరిగినా.. ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఇతర ప్రాంతాలకు వెళ్లి తలదాచుకుంటున్నారు.

నిరుపేద విద్యార్థికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-వేటపాలెం

నిరుపేద విద్యార్థుల చదువుకు పట్టభద్రుల సంఘం భరోసాగా నిలబడుతుందని అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక పట్టభద్రుల సంఘ కార్యాలయంలో నిరుపేద కుటుంబానికి చెందిన సజ్జ జితేంద్ర వెంకట్‌కు ఐదువేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జితేంద్ర వెంకట్ మండల పరిధిలోని దేశాయిపేట నివాసిగా చెప్పారు. ఎంపీసీ గ్రూపులో అత్యున్నత మార్కులు పొందిన సందర్భంగా వారిని పట్టభద్రుల సంఘం అభినందించింది. విద్యలో మరింత రాణించాలని కోరుతూ వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహంగా రూ.5000 నగదు పారితోషికంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సుంకర వెంకట లక్ష్మీ ప్రసాద్, సభ్యులు చుండూరు మురళీకృష్ణ, చుండూరు నాగాంజనేయులు, రావి మస్తాన్‌రెడ్డి, రుసుం ప్రియాంక, తండ్రి వీరాంజనేయులు, పూల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రధాన కార్యదర్శి ప్రసాద్ మాట్లాడుతూ సంఘం ద్వారా విద్యాభివృద్ధికి కంకణం కట్టుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వేసవి ఎండ తీవ్రత అధికంగా ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

కేర్ డెంటల్ వైద్యశాల ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

ప్రజాశక్తి-కర్లపాలెం



వైద్య శిబిరం నిర్వహిస్తున్న దృశ్యం

బాపట్ల ప్రముఖ డెంటల్ వైద్యశాల కేర్ డెంటల్ ఆధ్వర్యంలో ఉచిత డెంటల్ మెడికల్ క్యాంపును నిర్వహించారు. శనివారం కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరంలో పంటి సమస్యలు ఉన్న 60 మందికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించామని డాక్టర్ సృజన తెలిపారు. అమీనా ప్రాంతంలోని ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. మండలంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే వైద్య శిబిరాలు నిర్వహించినట్లు చెప్పారు. భవిష్యత్తులో కూడా సమయానుకూలంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ప్రజలు ఈ వైద్య శిబిరాల ద్వారా అందించే పరీక్షలను సద్వినియోగం చేసుకొని పంటి సమస్యల పరిష్కారం కోసం తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పంటి సమస్యలు రాకుండా దంతాలను జాగ్రత్తగా ఎలా ఉంచాలో అవగాహన కలిగించారు. కార్యక్రమంలో వైద్యశాల సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి-సంతమాగులూరు

చిన్నారులకు పౌష్టికాహారం అందించడంలో ఐసిడిఎస్ సిబ్బందికి నిర్లక్ష్యం తగదని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బత్తుల పద్మావతి అన్నారు. శనివారం ఆమె మండలంలోని సంతమాగులూరు, ఏల్చూరు, కామేపల్లి గ్రామాలలో ఉన్న అంగన్‌వాడీ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో, ఆయా సెంటర్లు మూసివేసి ఉన్నాయి. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, నెలలో రెండో శనివారం అంగన్‌వాడీ సెంటర్లను మూసివేస్తున్నట్లు రాష్ట్ర కమిషన్‌కు ఫిర్యాదులు అందుతున్నాయన్నారు. ఈ నేపథ్యంలో అంగన్‌వాడీ సెంటర్స్‌ను తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం సక్రమంగా లబ్ధిదారులకు అందించాలని, మెనూ ప్రకారం స్పాట్ ఫీడింగ్ ఇవ్వాలన్నారు. అంగన్వాడీల ద్వారా వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్స్‌లో ఆరు రకాల పౌష్టికాహారం అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు. రెండో శనివారం తప్పనిసరిగా అంగన్‌వాడీ సెంటర్స్ ఓపెన్ చేసి, పిల్లలకు, బాలింతలకు, పౌష్టికాహారం అందజేయాలని ఆమె సూచించారు.



ఏల్చూరులో మూసివేసిన అంగన్‌వాడీ సెంటర్‌ను పరిశీలిస్తున్న బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు

దొనకొండ R.S గ్రామ పంచాయతీ కార్యాలయం

ఆర్.ఓ.సి.నెం:5/2023 **టెండర్ ప్రకటన** తేదీ:09.06.2023

ప్రకాశం జిల్లా దొనకొండ మండలం, దొనకొండ R.S గ్రామపంచాయతీ కి గాను 2023-2024 సంవత్సరమునకు ఈ క్రింద చూపిన ప్రకారం రేటు కాంట్రాక్ట్ పద్ధతిపై పనులు నిర్వహించుట కుగాను తేదీ : 14.06.2023 న ఉదయం 11 గంటలకు దొనకొండ గ్రామ పంచాయితీ కార్యాలయము నందు కార్యదర్శి చే గాని, వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డ్ టెండర్లు స్వీకరించ బడును. అదే రోజు మధ్యాహ్నం 2 గంటలకు హాజరైన టెండర్ దారుల సమక్షంలో సీల్డ్ టెండర్లు తెరవబడును. సకాలములో రాని టెండర్లు మరియు ధరావతు చెల్లించని టెండర్లు స్వీకరించబడవు. ఏ కారణం చూపకనే టెండర్లు వాయిదా వేయుట కు, రద్దు పరచు టకు గ్రామపంచాయతీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు. మిగతా అన్ని వివరములు కార్యాలయ పని వేళల్లో వివరములు అడిగి తెలుసుకొనవచ్చును.

వరుస నెం	పని వివరములు	టెండర్ కాలపరిమితి	కావలసిన సిబ్బంది సంఖ్య	చెల్లించవలసిన దరావత్తు (1)ఒకరికి
1	టెండర్ పద్ధతిపై పనిచేయుటకు పారిశుద్ధ్య స్వీపర్లు (6) ఆరు మంది	తేదీ:01.07.2023 నుండి 30.06.2024 వరకు	(6)మంది	రూ:300-00
2	టెండర్ పద్ధతిపై పనిచేయుటకు ఎలక్ట్రీషియన్(1) ఒకరు	తేదీ:01.07.2023 నుండి 30.06.2024 వరకు	(1)ఒకరు	రూ:400-00
3	టెండరు పద్ధతిపై పనిచేయుటకు ట్రాక్టర్ డ్రైవర్(1) ఒకరు	తేదీ:01.07.2023 నుండి 30.06.204 వరకు	(1)ఒకరు	రూ:400-00
4	టెండరు పద్ధతిపై పనిచేయుటకు శానిటరీ మేస్త్రి(1)ఒకరు	తేదీ:01.07.2023 నుండి 30.06.2024 వరకు	(1)ఒకరు	రూ:400-00

షరతులు :

1. కాంట్రాక్ట్ సిబ్బందిని గ్రామ పంచాయితీ సిబ్బందిగా పరిగణించ బడదు.
2. గ్రామపంచాయితీ నిధుల లభ్యతను బట్టి మాత్రమే వేతనం చెల్లించ బడును.
3. పని సంతృప్తికరంగా లేనియెడల సదరు కాంట్రాక్ట్ రద్దు చేయు అధికారం గ్రామ పంచాయితీ కార్యదర్శి వారికి పూర్తి అధికారం కలదు.

పంచాయతీ కార్యదర్శి
గ్రామపంచాయతీ దొనకొండ(R.S)

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: మార్కాపురం

ఇ.ఎ. 259/22
ఇ.పి. 85/2019
ఓ.ఎస్. 142/2019

గొలమారి శంకరరెడ్డి (died) his LRs
గొలమారి శివకుమారి మరియు ఇతరులు .... పిటిషనర్లు

వర్సెస్

కొండా తిరుపాల్‌రెడ్డి .... రెస్పాండెంట్

పత్రికా ప్రకటన

టు,
కొండా తిరుపాల్‌రెడ్డి
తండ్రి: పాపిరెడ్డి, లైన్‌మెన్
బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, పోతలపాడు గ్రామం
తర్లుపాడు మండలం.

పై నెంబరు కేసులో పిటీషనరు అయిన గొలమారి శివకుమారి మరియు ఇతరులు మృతి చెందిన గొలమారి శంకరరెడ్డి వారసులుగా గుర్తించమని కోర్టు వారి ఎదుట పిటీషను దాఖలు చేసి మీకు పలుమార్లు నోటీసులు పంపగా వాటిని మీరు ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుటచే పత్రికా ప్రకటన ద్వారా నోటీసు పంపమని ఆర్డర్ వేసియున్నారు. కావున పేపరు ప్రకటన చూసి మీరు స్వయముగా కానీ, మీ అడ్వకేట్ ద్వారా కానీ మరియు ఏజెంటు ద్వారా కానీ పైన తెలిపిన కోర్టు ఎదుట తేదీ: 15-06-2023న ఉదయం 0:30 గంటలకు హాజరు కాగలరు. అట్లు కానియెడల మీ పరోక్షమందు కోర్టు వారు తీర్మానము చేయుదురు అని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

హియరింగ్ తేదీ: 15-06-2023

యు.రవీంద్ర
అడ్వకేట్, మార్కాపురం

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు: మార్కాపురం

ఇ.ఎ. నెం: 260/2022
ఇ.ఎ. నెం: 74/2020
ఇ.పి. నెం: 85/2019
ఓ.ఎస్. నెం: 142/2019

గొలమారి శంకరరెడ్డి (died) his LRs
గొలమారి శివకుమారి మరియు ఇతరులు ..... పిటిషనర్లు

వర్సెస్

కొండా తిరుపాల్‌రెడ్డి ...... రెస్పాండెంట్

పత్రికా ప్రకటన

టు,
కొండా తిరుపాల్‌రెడ్డి
తండ్రి: పాపిరెడ్డి, లైన్‌మెన్
బిఎస్ఎన్ఎల్ ఆఫీసు, పోతలపాడు గ్రామం
తర్లుపాడు మండలం.

పై నెంబరు కేసులో పిటీషనరు అయిన గొలమారి శివకుమారి మరియు ఇతరులు మృతి చెందిన గొలమారి శంకరరెడ్డి వారసులుగా గుర్తించమని కోర్టు వారి ఎదుట పిటీషను దాఖలు చేసి మీకు పలుమార్లు నోటీసులు పంపగా వాటిని మీరు ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుటచే పత్రికా ప్రకటన ద్వారా నోటీసు పంపమని ఆర్డర్ వేసియున్నారు. కావున పేపరు ప్రకటన చూసి మీరు స్వయముగా కానీ, మీ అడ్వకేట్ ద్వారా కానీ మరియు ఏజెంటు ద్వారా కానీ పైన తెలిపిన కోర్టు ఎదుట తేదీ: 15-06-2023న ఉదయం 0:30 గంటలకు హాజరు కాగలరు. అట్లు కానియెడల మీ పరోక్షమందు కోర్టు వారు తీర్మానము చేయుదురు అని ఖండితముగా తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వులతో)

హియరింగ్ తేదీ: 15-06-2023

యు.రవీంద్ర
అడ్వకేట్, మార్కాపురం

VEHICLES FOR SALE

HERO HF DELUX / NEW / 2022/ AP39QM1564 ♦ HERO HF DELUX IBS BLK / NEW / 2020/ AP39GF 3665 ♦ BAJAJ PLATINA 110CC / NEW / 2022/ 0 ♦ BAJAJ CT 110 / NEW / 2022/ AP39RL2427 ♦ HONDA CB SHINE DRUM / NEW / 2022/ AP39RA0094 ♦ TVS RADEON / NEW / 2022/ AP39RT 5343 ♦ HERO HF DELUX I3S / NEW / 2021/ AP39JY8409 ♦ BAJAJ PULSAR 125 CC / NEW / 2022/ AP39QF3370 ♦Are for sale in as is where is condition Kanaka Durga Finance Ltd., **Ph : 7981774040**

VEHICLES FOR SALE

YAMAHA FZS / NEW / 2022 AP39NL8404 ♦ BAJAJ PULSAR 125 CC /NEW / 2022/ AP39NL9133 ♦ BAJAJ PULSAR 150 CC / NEW / 2022/ AP39NK6735 ♦ BAJAJ PULSAR 125 CC / NEW / 2022/ AP39 NE7493 ♦ SUZUKI AVENIS 125 / NEW / 2022/ AP39QE6364 ♦BAJAJ PULSAR 125 CC / NEW / 2021/ AP39ME5185 ♦ HERO HF DELUX / NEW / 2022/ AP39NL 7969 ♦ YAMAHA FASCINO / NEW / 2022 /AP39QY9197 ♦ BAJAJ PULSAR 125 CC / NEW / 2022/ AP39NK 9227 ♦ BAJAJ CT 110 / NEW / 2022 /AP39RG8672 ♦ HERO GLAMOUR XTEC / NEW / 2022/ AP39QV3562 ♦ BAJAJ PULSAR 150 CC / NEW / 2022/ AP39NL9841 ♦ HERO GLAMOUR DRUM/SELF / NEW / 2018/ AP27CC6412 ♦ HERO PLEASURE PLUS / NEW / 2022 /AP39QF9016 ♦Are for sale in as is where is condition Kanaka Durga Finance Ltd., **Ph : 9652670033**

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో
O.S.No. 150/2018

బొట్లగుంట రమణమ్మ
మరియు వగైరాలు - వాదులు

వర్సెస్

కొల్లూరి శ్రీను
మరియు వగైరాలు - ప్రతివాదులు

నోటీసు

టు,
D2. **కొల్లూరి కృష్ణ,** S/o **సీతారామయ్య,**
D3. **కొల్లూరి హరి బాబు,** S/o **సీతారామయ్య,**
D5. **కొల్లూరి భారతి,** D/o **చిన్నారావు,**
D6. **కొల్లూరి సాయి కుమార్**
ప్రతివాదులు 2,3,5 మరియు 6 ల చిరునామా కొయవారిపాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని పరిహారం డిక్రీ కోరి మీ మీద వాది దాఖలు చేసియుండుట వలన మీరు స్వయంగా కాని, మీ నుంచి సంపూర్ణ సంజాయిషీ పొందిన లాయరు ద్వారా కాని సదరు దావా ప్రత్యుత్తరములు చెప్పగలందుకు **తేది: 14-06-2023** దికి వాయిదా వేయబడియున్నది. కావున పై తేదీన **ఉదయం 10:30 ని॥లకు** పై కోర్టువారి యెదుట హాజరై మీ సంజాయిషీ తెలుపు కొనవలసిందిగా మిమ్మల్ని ఆదేశించడమైనది. పై తేదియందు మీరు హాజరుకాని యెడల మీ పరోక్షమందు పై పిటిషన్ తీర్మానించబడును.

వాయిదా : 14-06-2023

పై కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
శ్రీ టి.గోపాలకృష్ణమూర్తి
వాది తరపు లాయరు

రేషన్ డీలర్ల మాయాజాలం

పేదలకు అందని కందిపప్పు

ప్రజాశక్తి-కురిచేడు

రేషన్ డీలర్ల మాయాజాలానికి పేదలు నష్టపోతున్నారు. పేదలకివ్వాల్సిన కందిపప్పును డీలర్లు ఇవ్వడం లేదు. ఫలితంగా పేదలు పప్పుకు నోచుకోవడం లేదు. వివరాలిలా ఉన్నాయి.. కురిచేడు మండలంలోని 27 రేషన్ షాపులలో 1,170 రేషన్ కార్డులు ఉన్నాయి. వాటిలో ప్రతి నెల బియ్యం, చక్కెర మాత్రమే లబ్ధిదారులకు డీలర్లు అందజేస్తున్నారు. కందిపప్పు అడిగితే ప్రభుత్వం మంజూరు చేయడం లేదని లబ్ధిదారులకు డీలర్లు తెలుపుతున్నారు. కానీ వాస్తవం దీనికి భిన్నంగా ఉన్నది. 25 శాతం కందిపప్పును లబ్ధిదారులకు అందచేయమని ప్రభుత్వం కందిపప్పును రేషన్ డీలర్లకు అందజేస్తోంది. ఈ 25 శాతం కందిపప్పులో మొదటగా ఎస్సి, ఎస్టి కుటుంబాలకు కార్డుకి కేజీ చొప్పున మిగిలితే ఇతర సామాజిక వర్గాలకు ఇవ్వమని ప్రభుత్వం రేషన్ షాపు డీలర్లకు ఆదేశాలు ఇచ్చింది. మండలంలోని రేషన్ షాపు డీలర్లు అందరూ ఎక్కువ శాతం మంది అధికార పార్టీ నాయకులు కావడంతో తాము చెప్పిందే వేదమని, తాము ఇచ్చిందే లబ్ధిదారులు తీసుకోవాలని, ఆ ప్రకారమే లబ్ధిదారులకు బియ్యం, చక్కెర అందజేస్తున్నారు. జూన్ నెలలో దొనకొండ స్టాక్ పాయింట్ నుంచి కురిచేడు మండలంలోని 27 షాపులకు 3 టన్నుల 200 కేజీల కందిపప్పు రేషన్ షాపులకు చేరాయి. ఈ 27 షాపులకు గాను ఒకటి రెండు షాపులు మినహాయించి మిగతా రేషన్ షాపుల డీలర్లు కందిపప్పును బ్లాక్ మార్కెట్‌కి తరలిస్తున్నారు. గత మూడు నెలల నుంచి కందిపప్పు కురిచేడు మండలానికి వస్తున్నా లబ్ధిదారులకు మాత్రం చేరడం లేదు. ఎవరైనా లబ్ధిదారులు గట్టిగా అడిగితే ప్రభుత్వం నుంచి కందిపప్పు మాకు సప్లయి కావడంలేదని, రాని కందిపప్పు తాము ఎక్కడ నుంచి తెచ్చి ఇవ్వాలని వారు లబ్ధిదారులతో వాగ్వాదానికి దిగుతున్నారు. కంది పప్పు ప్రభుత్వ రేటు ప్రకారం కేజి 67 రూపాయలకే రేషన్ షాపు డీలరు అందించాల్సి ఉంది. ఇదే కందిపప్పు బయట మార్కెట్‌లో కేజి 150 రూపాయల పైనే రేటు ఉన్నది. పేదలు కంది పప్పు కొనలేక పచ్చడితోనే సరిపెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ఈ కందిపప్పు విషయంపై మండల డిప్యూటీ తహశీల్దారు రాధాకృష్ణను వివరణ కోరగా మండలానికి కందిపప్పు వస్తున్న మాట వాస్తవమేనని, కానీ లబ్ధిదారులకు చేరుతుందో లేదో తెలియదని అన్నారు. విచారణ జరిపి లబ్ధిదారులకు కందిపప్పు ఇవ్వని రేషన్ షాపులపై చర్యలు తీసుకుంటామని ఆయన ప్రజాశక్తితో అన్నారు.

కందిపప్పు రాలేదంటున్నారు: కమలమ్మ, గృహిణి



గత మూడు నెలల నుంచి రేషన్ బండి నుంచి చక్కెర, బియ్యం మాత్రమే ఇస్తున్నారని, కందిపప్పు అడిగితే రాలేదని డీలర్లు తెలుపుతున్నారని ఆమె అన్నారు.

వాగ్వాదానికి దిగుతున్నారు: కమ్మిలి కృపమ్మ, గృహిణి



గత మూడు నెలల నుంచి కందిపప్పు రేషన్ షాపుల నుంచి తీసుకున్నదే లేదని, డీలర్లను అడిగితే తమకే రాని కందిపప్పును తాము ఎక్కడ నుంచి తెచ్చివ్వాలని వాగ్వాదానికి దిగుతున్నారని ఆమె అన్నారు.

ఆ ఇద్దరి రాజకీయ మంత్రాంగం

(మొదటిపేజీ తరువాయి)

ఉంది. అక్కడున్న ఇన్‌ఛార్జిని తప్పించే విషయంలోనూ బాలినేని తనదైన పాత్ర పోషించారు. దీంతో వీరిద్దరి మధ్య రాజకీయ మైత్రి మరింత బలపడింది. ప్రస్తుతం బాలినేని సీనియర్ నేత కరణంతోనే మంతనాలు సాగిస్తున్నారు. మంత్రి ఆదిమూలపు సురేష్‌తో గానీ, ఇతర పార్టీ నేతలతోగానీ అంత సన్నిహితంగా ఉండటం లేదు. ఏదేమైనా పాలకపక్షంలో అనిశ్చితి కొనసాగుతోంది. సిఎంతో భేటీ తర్వాత కూడా బాలినేని తన పూర్వపు పాత్రలో కనిపించడం లేదంటున్నారు. ఈ తరుణంలో అధిష్టానం పై ఏమి చేయాలన్నా అందుకు మరో సీనియర్ నేత కరణం బలరాంతో కలిసి వెళతారనే చర్చ సాగుతోంది. జిల్లాలో భవిష్యత్ రాజకీయాలను శాసించే పాత్రలోకి వీరిద్దరూ వెళ్లనున్నారా? అనేది ఇప్పుడు పాలకపక్షంలో చర్చగా మారింది. తాజాగా ఒంగోలులో కరణం నివాసంలో భేటీ మరింత చర్చకు దారితీస్తోంది.

ఖాళీ చేస్తారా..కంపులోనే ఉంటారా.!

(మొదటిపేజీ తరువాయి)

అభ్యంతరం లేదు. ఆ విధంగా కాకుండా పెద్ద మొత్తంలో నిర్మాణం కోసం పైకం చెల్లించాలని ఒత్తిడి చేయడంతో కూరగాయల వ్యాపారులంతా అందుకు అంగీకరించలేదు. పుర పాలకులు అనుకున్న లక్ష్యం నెరవేరడం లేదని పారిశుధ్య పనులు నిలిపివేయడం జరిగిందనే విషయం అందరికీ తెలిసింది.

కంపు కొడుతున్న మార్కెట్ వాతావరణాన్ని వ్యాపారులే కాదు... మార్కెట్‌లో కూరగాయలు కొనుగోలుకు వచ్చిన జనం కూడా ఛీ కొడుతున్నారు. కంపు కాస్తా మార్కెట్ దాటి చుట్టుపక్కల వీధులకూ పాకుతోంది. వ్యాధులు ప్రబలే ప్రమాదం ఏర్పడింది.

ఇలాగే కొద్ది రోజులు పారిశుధ్య పనులు నిలిపివేస్తే మాత్రం వ్యాపారులతో పాటు ప్రజలు ఉద్యమించక తప్పదని హెచ్చరిస్తున్నారు. పాలకుల పంతం వీడుతారా... ప్రజాగ్రహానికి గురవుతారో చూడాలి మరి.!



సొసైటీ గోడౌన్ స్థలం ఆక్రమణకు యత్నం

(మొదటిపేజీ తరువాయి)

కూడా సిద్ధం చేశారు.

భట్టిప్రోలు మండలంలో అద్దేపల్లి రెవెన్యూ పెద్దది కావటం, రైతులు కూడా ఇక్కడే ఎక్కువమంది ఉండటంతో ఆనాడు అద్దేపల్లిలో అందరికీ అందుబాటులో ఉండేవిధంగా గోడౌన్‌ను నిర్మించారు. ఇది తప్ప పిఎసిఎస్‌కు చెప్పుకోవడానికి కూడా ఎక్కడా సెంటు స్థలం కూడా లేదు. సుమారు నాలుగు సెంట్లున్న ఈ స్థలంలో సొసైటీకి అవసరమైన గిడ్డంగిని నిర్మించవచ్చు. కానీ ప్రస్తుతం ఈ ప్రాంతంలో భూ విలువ బహిరంగ మార్కెట్‌లో సెంటు రూ.ఐదు నుంచి రూ.ఆరు లక్షల వరకు పలుకుతోంది. దీని కారణంగానే భూ ఆక్రమణకు అక్రమార్కులు సిద్ధపడి ఉంటారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

రెండు సెంట్ల భూమిలో మదరసా నిర్మాణమా?

దేశంలో ఎక్కడా లేనివిధంగా రెండు సెంట్ల భూమిలో బాలికల మదరసా నిర్మాణం చేపట్టటం ఎలా సాధ్యమవుతుందని పలువురు ముస్లిం నాయకులు ప్రశ్నిస్తున్నారు. యువతులకు నాలుగేళ్ల పాటు ఖురాన్‌ను అరబిక్ భాషలో పాఠాలు నేర్పించి మత బోధకులుగా సిద్ధం చేసేది ఈ మదరసా. దీనికి గానూ తరగతి గదులు, బాలికలు ఉండటానికి రూములు, భోజనశాల, మరుగుదొడ్లు, మానసిక, శారీరక ఉల్లాసానికి కొంతమేర ఆట స్థలం తదితర ఏర్పాట్లు ఉండాలి. దీనికి గానూ దాదాపు పది నుంచి ఇరవై సెంట్ల స్థలం అవసరమవుతుంది. ఇన్ని వసతులు ఉంటే గానీ బాలికలు ఈ ముస్లిం వేద పాఠశాలలో చేరరు. ఇప్పటికే భట్టిప్రోలులో నాలుగు ఉర్దూ పాఠశాలలు ఉన్నాయి. వాటిలో కొన్ని మూతదశకు చేరుకున్నాయి. దీనికి కారణం ప్రభుత్వ విధానాల కారణంగా ప్రతి ఒక్కరూ ప్రయివేటు పాఠశాలలను ఆశ్రయించటమే. పైగా భట్టిప్రోలులో దాదాపు 20 సెంట్ల స్థలంలో అత్యాధునిక వసతులతో మదరసా కొనసాగుతోంది. సుమారు నెలకు 60 నుంచి 70 వేల వరకు ఖర్చవుతోంది. ఇలాంటి ప్రాధాన్యత కలిగిన మదరసా నిర్మాణం కేవలం రెండు సెంట్ల స్థలంలో నిర్మిస్తామని చెప్పటం ఇక్కడ ఉన్న మత పెద్దలను మోసం చేయటమేనని, అత్యంత విలువైన సొసైటీ స్థలాన్ని అక్రమించుకోవటానికి చేసే ప్రయత్నమేనని ప్రజలు చర్చించుకుంటున్నారు.

గోడౌన్ ఏర్పడిన నాటి నుంచి పన్ను చెల్లింపు

సొసైటీ గోడౌన్ ఏర్పడిన నాటి నుంచి గ్రామ పంచాయతీకి పన్నులు కూడా చెల్లిస్తున్నారు. గత నాలుగేళ్ల క్రితం వరకు పన్ను చెల్లింపు రశీదులు కూడా ఉన్నాయని, ఈ స్థలం సొసైటీకి చెందినదేనని చెప్పుకొచ్చిన సిఇఓ అందుకు అనుగుణంగా స్థలాన్ని అక్రమిస్తే శిక్షార్హులు అని బోర్డును ఏర్పాటు చేశారు. కానీ ఆ బోర్డును తొలగిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదో త్వరలో కోర్టులో సమాధానం చెప్పాల్సి ఉంటుందని ఆ గోడౌన్ స్థల దాతల వారసులు హెచ్చరిస్తున్నారు. ఆ మేరకు ఈ నెల 12 నుంచి ప్రారంభం కానున్న కోర్టులో ఆక్రమణదారులు, అందుకు సహకరించిన సొసైటీ అధికారులపై సూట్ ఫైల్ చేయటానికి రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది.

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

OS No : 274/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు పర్చూరు రీ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్ పర్చూరు ..... వాది

V/s

మద్దాల శాంతిదీప వగైరాలు ...... ప్రతివాదులు

To

D1 మద్దాల శాంతిదీప W/o శ్రీనివాసరావు

R/o పర్చూరు (Po)

D2 జవ్వాజి సుధాకర్ S/o రంగనాథగుప్త

R/o పర్చూరు (Po)

దావ సమను

పై నెంబరు దావాలో మీ హాజరు నిమిత్తం ది. 19-06-2023 వాయిదా అయి ఉన్నది. సదరు తేదీన మీరు ఉదయం గం. 10-30 ని.లకు పై కోర్టులో స్వయంగా కానీ న్యాయవాది ద్వారా కాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వచ్చును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:- 19/06 /2023.

స్థలం : పర్చూరు ఇట్లు

మండవ వీరాంజనేయులు

వాది తరుపు న్యాయవాది,

పర్చూరు.

మహారాజశ్రీ పర్చూరు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

IA.NO: 583/ 2022

in

OS. NO: 274/2022

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు, పర్చూరు.రి.బై ఇట్స్ బ్రాంచి మేనేజరు ..... పిటీషనరు

V/S

మద్దాల శాంతిదీప వగైరాలు ...... రెస్పాండెంట్స్

To

R1 మద్దాల శాంతిదీప W/o శ్రీనివాసరావు

R/o పర్చూరు (Po).

R2 జవ్వాజి సుధాకర్ S/o రంగనాథగుప్త

R/o పర్చూరు (Po).

నోటీసు

పై నెంబరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం ది.19-06-2023 తేదికి వాయిదా అయి ఉన్నది. సదరు తేదిన మీరు పై కోర్టులో ఉదయం గం 10-30 ని.లకు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కొన వచ్చును. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడునని తెలియజేయడమైనది.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేదీ:- 19/06 /2023.

స్థలం : పర్చూరు ఇట్లు

మండవ వీరాంజనేయులు

వాది తరుపు న్యాయవాది,

పర్చూరు

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-టంగుటూరు

పంచాయతీ పరిధిలోని చెల్లెమ్మ తోటలో నివాసం ఉంటున్న ఓ వ్యక్తి శనివారం వేకువ జామున ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. టంగుటూరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. చెల్లెమ్మ తోట నివాసి కుమార్ మద్యానికి బానిస అయ్యాడు. ఈ నేపథ్యంలో కుమార్ కాపురంలో తరచూ కలహాలు జరుగుతుండేవి. దీంతో భార్య పుట్టింటికి వెళ్లింది. కుమార్ పలుమార్లు భార్యను కాపురానికి రావాలని కోరినప్పటికీ ఆమె నిరాకరించినట్లు చెబుతున్నారు. భార్య కాపురానికి రాలేదన్న మనస్థాపనతో మద్యం సేవించి ఇంటిలో సీలింగ్‌కు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు భావిస్తున్నారు. శనివారం ఉదయం పోలీసులకు అందిన సమాచారంతో టంగుటూరు ఎస్ఐ షేక్ ఖాదర్ బాషా, సిబ్బంది ఏడుకొండలు తదితరులు కుమార్ ఇంటికి వెళ్లి మృతదేహాన్ని కిందకి దించి పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. మృతుడు కుమార్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఎస్ఐ ఖాదర్ బాషా కేసు దర్యాప్తు చేస్తున్నారు.





మృతిచెందిన యువకులు

సముద్రంలో ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృతి

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలో చెంచు పాపాయిపాలెం బీచ్ వద్ద ఇద్దరు యువకులు సముద్రం లోపలికి వెళ్లి ఈత కొడుతుండగా ప్రమాదవశాత్తు జేసుదాస్(19), పి సుదర్శన్ (22) అనే యువకులు మృతి చెందినట్లు స్థానిక ఎస్ఐ బి సాంబశివరావు తెలిపారు. వీరిని ఫస్ట్ ఎయిడ్ కోసం స్థానిక పిహెచ్‌సి సెంటర్‌కు తీసుకెళ్లగా అక్కడ వైద్యులు ఫస్ట్ ఎయిడ్ చేయటంలో లోపం జరిగినట్లు సమాచారం. మృతి చెందిన వారు ఒంగోలు జకరయ్య హాస్పిటల్ సెంటర్‌కు చెందిన వారిగా గుర్తించారు. ఈ మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్ హాస్పిటల్‌కు తరలించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



వైద్యశాలలో చికిత్స పొందుతున్న డ్రైవర్ వెంకట్రావు

డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి ఆర్‌టిసి డిపో అసిస్టెంట్ మేనేజర్ ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా మాట్లాడుతూ, విధి నిర్వహణలో ఇష్టానుసారం వ్యవహరిస్తూ ఉద్యోగుల్లో కొందరికి సెలవలు ఉన్నప్పటికీ వారికి సెలవు మంజూరు చేయకుండా కక్ష సాధింపు చేస్తున్న కారణంగా కొందరు అనారోగ్యం పాలవుతున్నారని ఓ డ్రైవర్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. డిపోలోని ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరుతూ డ్రైవర్ టి వెంకటరావు (ఈ 627898) శనివారం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. తన ఆరోగ్యం బాగా లేకపోయినా తనను బలవంతంగా డ్యూటీ చేయాలంటున్నారని తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనకు సెలవులు ఇవ్వకుండా వేధిస్తున్నారని అన్నారు. మూడు నెలల క్రితం తన సొంత తమ్ముడు టి రవికుమార్ (ఈ 627949) డ్రైవర్ ఓటి డ్యూటీలు చేయలేను అని చెప్పినా చేయాల్సిందే అని బలవంతంగా పంపించడం వల్ల చనిపోయాడని ఆవేదన వ్యక్తం చేశాడు. ఇప్పుడు తనను కూడా ఈ విధంగా బలవంతం చేయడం వలన తన ఆరోగ్యం కూడా క్షీణిస్తోందని వాపోయాడు.

ఆటో తోలుతూ.. ఉల్లిపాయలు విక్రయిస్తూ..

బతుకు పోరు సాగిస్తున్న మహిళ ● పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న వైనం

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

కడదాకా తోడుంటానని బాసలు చేసి ఏడడుగులు తనతో నడిచిన కట్టుకున్న భార్యను, చిన్నారి కూతురిని నిర్దాక్షిణ్యంగా భర్త వదిలేసి వెళ్లిపోయినప్పటికీ ఆ ఇల్లాలు అధైర్యపడలేదు. పట్టుదలతో ఆటో నేర్చుకొని ఒకరిపై ఆధారపడకుండా స్వయంశక్తితో బతుకుబండి లాగుతోంది. ఆటోలో ఉల్లిపాయల లోడు వేసుకొని ఊరూరూ తిరిగి తక్కువ ధరకు విక్రయిస్తోంది. ఎలాంటి అండ లేకపోయినా తన శక్తిని నమ్ముకొని ఆత్మ విశ్వాసంతో జీవన సమరం సాగిస్తూ పలువురితో శభాష్ అనిపించుకుంటున్నారు గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన దేవరకొండ శివపార్వతి. శనివారం మార్టూరులో ఆటో నడుపుతూ ఉల్లిపాయలు విక్రయిస్తున్న శివపార్వతిని 'ప్రజాశక్తి' పలకరించగా తన బతుకు పోరాటాన్ని వివరించింది. ఆ మహిళ ఆటో వద్దకు చేరి పలువురు ఉల్లిపాయలు కొనుగోలు చేసి ఆమె జీవన పోరాటానికి చేయూతనివ్వడం గమనార్హం. ఆమె బతుకు పోరు పలువురికి స్ఫూర్తిదాయకమే కదా!





ఉల్లిపాయల లోడుతో ఆటో తోలుతున్న మహిళ శివపార్వతి (పక్కన) ఉల్లిపాయలు విక్రయిస్తూ..



తహశీల్దారుతో సిబ్బంది

ఇంటింటికీ రేషన్ బియ్యం అందించాలి

మండల తహశీల్దారు అశోక్ వర్ధన్

ప్రజాశక్తి వేటపాలెం

మండలంలో రేషన్ బియ్యాన్ని ఇంటింటికీ అందించాల్సిన బాధ్యత ఎండియు ఆపరేటర్లపై ఉంటుందని నూతన తహశీల్దారు యు అశోక్ వర్ధన్ అన్నారు. శనివారం ఆయన సాధారణ బదిలీలలో భాగంగా వేటపాలెం మండల తహశీల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అశోక్‌వర్ధన్ మాట్లాడుతూ చట్టపరిధికి లోబడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఈ విషయాన్ని గమనించి మండల ప్రజానీకం నేరుగా ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింటికీ రేషన్ బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఎండియు ఆపరేటర్లు బజారులలో ఓ మూలన వ్యాన్ పెట్టి లబ్ధిదారులకు అందిస్తే సహించేది లేదన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రజలకు ఇంటింటికీ రేషన్ బియ్యాన్ని అందించాల్సిన బాధ్యతను గుర్తెరగాలన్నారు. కింది స్థాయి సిబ్బంది పనులు ఏమైనా పెండింగ్ పెడితే తన దృష్టికి తీసుకొని వస్తే వెంటనే సామరస్యంగా పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ప్రజల సమస్యలను ఆకలింపు చేసుకొని చట్ట పరిధిలో తక్షణ పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. సంతమాగులూరు నుంచి బదిలీపై వేటపాలెం వచ్చినట్లు ఈ సందర్భంగా అశోక్ వర్ధన్ తెలిపారు. ఉదయం సంతమాగులూరులో రిలీవ్ అయ్యి వెంటనే వేటపాలేనికి వచ్చి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మండల డిప్యూటీ తహశీల్దారు జి మహేశ్వరి, సర్వేయర్ సాయికృష్ణ, యుడిసి రమణ, జూనియర్ అసిస్టెంట్ ఎం జగదీష్, ఆర్ఐ సత్యం, వీఆర్వోలు ఫక్రుద్దీన్, మునీర్‌లు నూతన తహశీల్దారును కలిసి పుష్పగుచ్ఛాలు అందించి పరిచయం చేసుకున్నారు.

సిపిఎం నాయకులు సుధాకర్‌కు పితృవియోగం

ప్రజాశక్తి-భట్టిప్రోలు

సిపిఎం భట్టిప్రోలు మండల కార్యదర్శి గొర్రుముచ్చు సుధాకర్ తండ్రి రాఘవులు (లాజర్)(60) శనివారం గుండెపోటుతో మృతి చెందారు. భట్టిప్రోలు మండలం పెదపులివర్రు గ్రామ పంచాయతీ పరిధి లోని అక్కివారిపాలెం గ్రామానికి చెందిన రాఘవులు సిపిఎం సభ్యునిగా, ఆ ప్రాంతంలో పలు ఉద్యమాలలో పాల్గొన్నారు. ఆయన మృతి సమాచారం తెలుసుకున్న బాపట్ల జిల్లా సిపిఎం కార్యదర్శి సిహెచ్ గంగయ్య మృతదేహానికి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ లాజర్ తన తుది శ్వాసవరకు పార్టీలో క్రియాశీలకంగా పని చేయటమే కాక తన కుటుంబం మొత్తాన్ని పార్టీకి అంకితం చేసిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన పెద్ద కుమారుడు సుధాకర్, అల్లుడు ముత్యాలరావును పూర్తి కాలం పార్టీలో కొనసాగే విధంగా వారిని ప్రోత్సహిస్తూ పార్టీకి అంకితం చేశార న్నారు. ఈయన మృతదేహానికి ఆదివారం ఉదయం 10 గంటలకు తన స్వగ్రామం అక్కివారిపాలెంలో అంత్యక్రియలు జరుగుతాయని కుమారుడు సుధాకర్ తెలిపారు. నివాళులర్పించిన వారిలో బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్, రైతు సంఘం జిల్లా నాయకులు వెంకట్రామయ్య, నాగరాజు, నాగ మల్లేశ్వరరావు, సుబ్బారావు, రాంబాబు ఉన్నారు.



లాజరు భౌతిక కాయానికి నివాళి అర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య, కృష్ణమోహన్



లాజరు (ఫైల్)

పెద్ద నగరాల స్థాయిలో..

బాపట్లను అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే కోన

ప్రజాశక్తి-బాపట్ల

దేశంలో పెద్ద నగరాల స్థాయిలో బాపట్లను అభివృద్ధి చేస్తానని, అందుకు ప్రజల సహకారం అవసరమని బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి అన్నారు. శనివారం బాపట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కోన మాట్లాడుతూ బాపట్లను అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేసి ముందుకెళు తున్నామన్నారు. ఆ క్రమంలోనే రానున్న రోజుల్లో పెరుగుతున్న జనాభాకు, అవసరాలకు అనుగుణంగా పట్టణంలో రహదారులు విస్తరణ చేసి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అదేవిధంగా పట్టణంలో పారిశుధ్యం మెరుగుపరిచేందుకు 20 రోజులపాటు ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని పురపాలక సంఘం నిర్వహిస్తోందని అన్నారు. అందుకు అవసరమైన నెట్టుడు బళ్ళు (పుష్ కాట్స్) పొక్లెయిన్‌లతో పాటు అదనపు సిబ్బందిని గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి రప్పించినట్లు తెలిపారు. వార్డుల్లో పూర్తిస్థాయిలో మురుగు కాలువలు శుభ్రపరిచేందుకు కాల్వలపై పరిచిన రాళ్లను తొలగించి పనులకు ఆటంకపరచకుండా ప్రజలు సహకరించాలన్నారు. 20 రోజులపాటు నిర్విరామంగా జరిగే పారిశుధ్య పనులతో పట్టణంలో మురుగునీటి పారుదల సమస్య తొలుగుతుంద న్నారు. ప్రధానంగా ఈ పారిశుధ్య స్పెషల్ డ్రైవ్‌తో కొంతమేర దోమలను నివారించగలమన్నారు. యేడాది క్రితం పట్టణంలో రహదారులు ఇరుకై ట్రాఫిక్ సమస్య తలెత్తేదని, ముందు చూపుతో రహదారుల విస్తరణను చేపట్టామని అన్నారు. మున్సిపల్ కమిషనర్‌గా భానుప్రతాప్ బాపట్లకు రావడంతో రోడ్ల విస్తరణ పనులు కూడా సమర్ధవంతంగా చేపట్టగలిగామన్నారు. ప్రధానంగా జీబిసి రోడ్డు విస్తరణకు ఆ ప్రాంత స్థలాల యజమానులకు నష్టపరిహారంగా టిడిఆర్ బాండ్లు అందజేశామని తెలిపారు. రైల్వే స్టేషన్, డిఎస్పీ కార్యాలయం, పాత బస్టాండ్ వరకు విస్తరణ సమస్యలు ఎదురైనప్పటికీ సామరస్యంగా వాటిని పరిష్కరించి పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నివారించగలిగా మన్నారు. బాపట్లను ప్రత్యేక పట్టణంగా తీర్చిదిద్దాలనే ఆలోచనా విధానంతో ముందుకెళుతున్నామన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక పలువురు విమర్శలు చేయడం సరికాదన్నారు. అభివృద్ధికి సహకరించాలన్నారు. మున్సిపల్ కమిషనర్ భానుప్రతాప్ మాట్లాడుతూ పట్టణంలో ఇంటింటి నుంచి చెత్త సేకరణ యధాతథంగా కొనసాగుతుందన్నారు. మధ్యాహ్నం నుంచి ప్రత్యేక డ్రైవ్ పనుల్లో పాల్గొంటారన్నారు. పట్టణంలో ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ ప్రారంభ కార్యక్రమంలో మునిసిపల్ డిఈ శ్రీనివాసులు, డిపిఓ లక్ష్మీ, 34 వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ పనులను ప్రారంభిస్తున్న కోన రఘుపతి

విద్యుత్ ఛార్జీల పేరుతో

ప్రజల రక్తాన్ని జలగలా పీలుస్తున్న జగన్

ఉచిత విద్యుత్ హామీ అమలులో విఫలం ● అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-అద్దంకి

జగన్‌రెడ్డి ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నాటి నుంచి ఇప్పటి వరకు 7సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజల రక్తాన్ని జలగలా పీలుస్తున్నాడని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ఈ నాలుగేళ్ల కాలంలో విద్యుత్ రంగాన్ని సర్వనాశనం చేశారని దుయ్యబట్టారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. వినియోగదారుల మీద ట్రూ అప్ (ఫ్యూయల్ అండ్ పవర్ ప్రైస్ అడ్జెస్ట్‌మెంట్) చార్జీలని, ఇంకా రకరకాల పేర్లతో ప్రజల రక్తాన్ని జలగలాగా పీలుస్తున్నాడన్నారు. ఒక్కసారిగా భారీగా వచ్చిన బిల్లులు చూసిన వినియోగదారుల విస్తుబోతున్నారని, అధికారంలోకి వచ్చిన నాటి నుంచి సామాన్యులపై అదనపు బాదుడు పరంపర కొనసాగుతోందని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు విద్యుత్ చార్జీలను ఒక్క రూపాయి కూడా పెంచలేదని, అలాంటిది జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటికి 7సార్లు విద్యుత్ చార్జీలు పెంచడం దుర్మార్గమని అన్నారు. కరెంటు కోతలతో రైతులు, ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, తక్కువ వోల్టేజ్ విద్యుత్ సరఫరా కారణంగా చేనేత కార్మికులు, ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రైతులకు 9 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామన్న జగన్‌రెడ్డి ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమయ్యారని, రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో కనీసం మూడు నాలుగు గంటలు కరెంటు కూడా అందడం లేదన్నారు. వైఎస్ అవినాష్‌రెడ్డికి చెందిన షిరిడి సాయి ఎలక్ట్రికల్స్ నుంచి రూ.2,624 కోట్లు ఖర్చు చేసి నాసిరకం విద్యుత్ పరికరాలను ఈ ప్రభుత్వం కొనుగోలు చేయడంతోనే విద్యుత్ కోతలు, లో వోల్టేజీ తదితర సమస్యలు ఏర్పడ్డాయని అన్నారు. ఇక డిస్కమ్‌లు ఎదుర్కొంటున్న ఆర్థిక లోటును పూడ్చడానికి జగన్ సర్కార్ ప్రజలపై భారం మోపుతూనే ఉందని, విద్యుత్ చార్జీల పెంపు కారణంగా 1.47 కోట్ల కుటుంబాలపై భారం పడుతోందని అన్నారు. ప్రతి ఎస్సీ, ఎస్టీ కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తామని జగన్ హామీ ఇచ్చి, నేడు ఆ మాట తప్పి కేవలం ఎస్సీ ఎస్టీ కాలనీలకు మాత్రమే పరిమితం చేశారన్నారు. ఇక రైతులకు సకాలంలో ప్రత్యక్ష నగదు చెల్లింపులు చేయకుండా స్మార్ట్ మీటర్ల పేరుతో ఈ ప్రభుత్వం దోపిడీ చేయాలనుకుంటున్నదన్నారు. కేంద్రం తీసుకునే రైతు వ్యతిరేక నిర్ణయాలను తెలంగాణ ప్రభుత్వం బల్లగుద్ది మరి వ్యతిరేకించిందని కానీ జగన్‌రెడ్డి మాత్రం తనపై ఉన్న కేసుల నుంచి బయటపడేందుకు కేంద్రం తీసుకున్న నిర్ణయాలకు వంత పాడుతున్నారన్నారు. చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్ ను సాధించి దక్షిణ భారతదేశంలో ఏపీ మొదటి స్థానంలో ఉండేదని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అభివృద్ధి చేయడానికి 10 సంవత్సరాల ప్రణాళికలతో పనిచేసే ప్రభుత్వం అవసరమని అన్నారు. పునరుత్పాదక ఇంధనాన్ని కలపడానికి సరైన ప్రణాళికతో, 10 సంవత్సరాల కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మొత్తం రూ.76 వేల కోట్లు ఆదా చేయవచ్చని అన్నారు. ఈ దిశగా తగిన చర్యలు తీసుకోవడంలో టిడిపికి మంచి చరిత్ర ఉందన్నారు. ఇప్పుడు అటువంటి పాలనను టిడిపి మాత్రమే ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందించగలదని ఎమ్మెల్యే గొట్టిపాటి అన్నారు.



కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ నిర్ణయంపై హర్షం

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో 2014 జూన్ 2వ తేదీ నాటికి ఐదేళ్ళ సర్వీసు పూర్తి చేసుకున్న కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామన్న రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంపై యునైటెడ్ మెడికల్, హెల్త్ ఎంప్లాయిస్ యూనియ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్ళూరి వెంకటేశ్వరులః, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.నాగేశ్వరరావు, కె.శ్రీధర్‌బాబు ఓ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన 2014 జూన్ 2 నాటికి ఐదు సంవత్సరాలు పూర్తయిన వారిని రెగ్యులర్ చేయటం సంతోషకరమన్నారు. 2014 జూన్ 2 నాటికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమించబడి కొద్ది నెలల తేడాతో చాలా మంది రెగ్యులర్ కాకుండా అన్యాయానికి గురవుతున్నారన్నారు. 2014 జూన్ 2 నాటికి నియమించబడిన కాంట్రాక్ట్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, విభజన ఆంధ్రప్రదేశ్‌లో నియమించబడి పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులందరిని రెగ్యులర్ చేసి ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు కోరారు.



జన్మదిన వేడుకల్లో జంకె వెంకటరెడ్డి, వైసిపి నేతలు

ఘనంగా 'జంకె' తనయుడి జన్మదిన వేడుకలు


ప్రజాశక్తి-మార్కాపురం

మాజీ ఎమ్మెల్యే, వైసిపి జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి తనయుడు జంకె రామాంజనేయరెడ్డి జన్మదిన వేడుకలు మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల నివాస గృహంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో జంకె వెంకటరెడ్డి పాల్గొన్నారు. జంకె అభిమానులు పాల్గొని రామాంజనేయరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనం మధ్య తొలిసారిగా జంకె తనయుడు రామాంజనేయరెడ్డి జన్మదిన వేడుకలు జరుపుకోవడంతో జంకె రాజకీయ వారసుడు రామాంజనేయరెడ్డి అని ప్రచారం జరుగుతోంది.

ఆరోగ్య మిత్రలను కాంట్రాక్టు విధానంలోకి తీసుకోవాలి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ పథకంలో పని చేస్తున్న ఆరోగ్య మిత్రలు శనివారం ఏపీజిఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కాకర్ల వెంకటరామిరెడ్డిని తాడేపల్లిలోని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేశ్ దళిత ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, మేడ్ రాష్ట్ర అధ్యక్షులు మురికిపూడి దేవపాల్ మాట్లాడుతూ ఆరోగ్య మిత్రుల యొక్క సమస్యలను వివరించారు. ఈ సంధర్భంగా కాకర్ల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి ఆరోగ్య మిత్రుల సమస్యలు వివరించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి సలహాదారుడు ధనుంజయ రెడ్డికి సమస్యలు తెలియజేసి ఆరోగ్య మిత్రలను కాంట్రాక్టు విధానంలోకి తీసుకోవాలని, వారికి జీతాలు పెంచాలని, క్యాడర్ కల్పించాలని తెలియజేసినట్లు తెలిపారు. ఆరోగ్య మిత్రల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం దేవపాల్, ఎస్సీ, ఎస్టీ ఆరోగ్య మిత్రుల రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి, ప్రధాన కార్యదర్శి దర్శనం రాంబాబు, రాష్ట్ర కార్యదర్శి జడ్డా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాగుంట రాఘవరెడ్డితో వైసిపి నేతలు

మాగుంట కుటుంబసభ్యులతో వైసిపి నేతలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి కుటుంబ సభ్యులను శనివారం నెల్లూరులోని ఆయన నివాసంలో వైసిపి నాయకులు కలిశారు. ఇటీవల మాగుంట రాఘవరెడ్డి జైలు నుంచి రావడంతో ఆయనను పరామర్శించారు. ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డిని కలిసి మాట్లాడినట్లు వారు తెలిపారు. వీరి వెంట సింగరాయకొండ వైస్ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, వైసిపి నాయకులు యన్నాబత్తిన వెంకటేశ్వరరావు, దొడ్డ మహేందర్‌రెడ్డి, ఎస్‌కె.సలీంబాషా, డాక్టర్ యన్నాబత్తిన కార్తీక్, ఎస్‌కె.సుల్తాన్ తదితరులు ఉన్నారు.

మైనారిటీల సంక్షేమానికి పెద్దపీట

మున్సిపల్ వైస్ చైర్మన్ ఇస్మాయిల్

ప్రజాశక్తి-మార్కాపురం



సంక్షేమాన్ని వివరిస్తున్న ఇస్మాయిల్

వైసిపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేసిందని వైసిపి పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. నాలుగేళ్ల వైసిపి పాలనలో ముస్లింలకు జరిగిన ప్రయోజనాలపై స్థానిక ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి క్యాంపు కార్యాలయంలో వైసిపి ముస్లిం మైనార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ ఉస్మాన్ అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రయోజనకరమైన పనులు చేస్తున్నారన్నారు. మార్కాపురం పట్టణంలో ముస్లిం విద్యార్థులకు ప్రత్యేకంగా గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని కోరారు. షాదీఖానా నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ముస్లింల ఆర్థిక అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకోవం అభినందనీయమన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అమలు చేసిన ముస్లిం రిజర్వేషన్లతో ఎందరో ప్రయోజకులయ్యారన్నారు. ఇది మరువలేనిదన్నారు. అనంతరం ముస్లింలకు జరిగిన ప్రయోజనాలపై కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ డి.నాగూర్‌వలి, మార్కెట్ యార్డ్ మాజీ డైరెక్టర్ షేక్ చాంద్‌బాషా, వైసిపి నాయకులు రహంతుల్లా, కౌన్సిలర్లు షేక్షావలి, సిరాజ్, వలి అహ్మద్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్షావలి, షేక్ కరీంబాషా, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు పఠాన్ అమిరుల్లాఖాన్, మయూరి కాసిం, ఖాలీద్ పాల్గొన్నారు.

హెర్బల్ ఆక్సిజన్ పార్కులు ఏర్పాటుచేయాలి

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఒంగోలు నగరంలో ప్రజలకు ఆహ్లాదంతోపాటు ఆరోగ్యాన్ని పెంపొందించేందుకు ఔషధ(హెర్బల్) ఆక్సిజన్ పార్కులను ఏర్పాటు చేయాలని పర్యావరణ పరిరక్షణ సంస్థ చైర్మన్ జి.వీరభద్రాచారి నగరపాలక సంస్థ మేయర్, పాలక వర్గాన్ని కోరారు. శనివారం సంస్థ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగర పాలక సంస్థగా ఏర్పడి దాదాపుగా దశాబ్దం కావస్తున్నా ఇతర నగరాలతో పోల్చుకుంటే కనీస వసతులు,సౌకర్యాలు లేవన్నారు. నగరంలో వేలాది ఆటోలు వాయు కాలుష్యాన్ని వెదజల్లుతున్నా పాలకులు, అధికారులు నగరంలో సిటీ బస్సు నిర్వహణకు ఆలోచించక పోవడం బాధ్యత రాహిత్యమన్నారు. కొత్త మొక్కలు నాటక పోగా, ఉన్న చెట్లను నరుకుతుంటే పట్టించుకున్న నాథుడే లేరన్నారు. పర్యావరణ హిత వాతావరణ పరిస్థితులు ప్రజలకు కల్పించే విధంగా కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ప్రత్యేక పర్యావరణ నిధులను వృథా చేయకుండా ఇందుకు వినియోగించాలని కోరారు. తక్షణమే హెర్బల్, ఆక్సిజన్ పార్కుల నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి కషి చేయాలన్నారు. కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ సంస్థ ప్రతినిధులు దార్ల శ్రీనివాసరావు, మధు, రాజారావు, భూషణం, రాజు, కుమార్ పాల్గొన్నారు.

అన్ని వీధులకూ పైప్‌లైన్లు వేయిస్తాం..

మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

త్వరలోనే కాలనీలోని అన్ని వీధులకు పైపులైన్లు ఏర్పాటు చేసి కొళాయి సౌకర్యం కల్పిస్తామని మంత్రి సురేష్ హామీ ఇచ్చారు. యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ కాలనీలో డీప్‌బోర్లు మెరాయించి ప్రజలు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ కాలనీ వాసులంతా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌కు తమ గోడు వినిపించారు. మంచినీటి బోరు వేయించి నీటి కష్టాలు తీర్చాలని విన్నవించారు. స్పందించిన మంత్రి సురేష్ తన సొంత నిధులు రూ.మూడు లక్షలతో యుద్ధ ప్రాతిపదికన ఇందిరమ్మ కాలనీలో డీప్‌బోరు వేయించి మోటారు బిగించే ఏర్పాటు చేశారు. శనివారం బోరును ప్రారంభించి కాలనీ వాసులకు మంచినీటి సమస్యను పరిష్కరించారు. దీంతో కాలనీ వాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ రామావత్ అరుణాబాయి, ఎంపిపి దొంతా కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, యర్రగొండపాలెం, పుల్లలచెరువు మండలాల కన్వీనర్లు కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, బివి సుబ్బారెడ్డి, మిల్లంపల్లి, గంజివారిపల్లి సర్పంచ్‌లు ఏకుల జయమ్మ ముసలారెడ్డి, దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, సుద్దకురవ తాండా సర్పంచ్ బి వెంకటేశ్వర్లు నాయక్, నాయకులు రాములు నాయక్, వెంకటేశ్వరరెడ్డి, హరిబాబు నాయక్, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా తదితరులు పాల్గొన్నారు.



బోరును ప్రారంభిస్తున్న మంత్రి సురేష్

వికలాంగుడికి ట్రై స్కూటర్ అందజేత

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఒక వికలాంగుడు నడకలేక ట్రై స్కూటర్ మంజూరు చేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్‌ను అభ్యర్థించాడు. స్పందించిన మంత్రి సురేష్ రూ. 1.20 లక్షలు విలువ గల ట్రై స్కూటర్‌ను శనివారం యర్రగొండపాలెంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వికలాంగుడికి అందజేశారు. ఈ సంధర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ దివ్యాంగులకు మానవతాదృక్పదంతో ప్రతి ఒక్కరూ సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి చేదూరి విజయభాస్కర్, వైసిపి మండల కన్వీనర్ కొప్పర్తి ఓబుల్‌రెడ్డి, గంజివారిపల్లి సర్పంచ్ దుగ్గెంపూడి సుబ్బారెడ్డి, వైసిపి సోషల్ మీడియా నియోజకవర్గ కో కన్వీనర్ షేక్ ఖాసింబాషా తదితరులు పాల్గొన్నారు.



లియాఖత్‌ను పరామర్శిస్తున్న వరికూటి

లియాఖత్‌కు వరికూటి పరామర్శ

ప్రజాశక్తి-శింగరాయకొండ

కొండపి మార్కెట్ కమిటీమాజీ వైస్ చైర్మన్ వైసిపి మైనార్టీ సెల్ నాయకులు షేక్ లియాఖత్ శనివారం రాత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కొండేపి నియోజకవర్గ ఇన్చార్జ్ వరికూటి అశోక్‌బాబు పరామర్శించారు. లియాఖత్ ఇటీవల ఆరోగ్యం బాగాలేక శస్త్ర చికిత్స చేసుకొని శింరాయకొండ లోని ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో శనివారం ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు పరామర్శించారు. వీరి వెంట ప్రముఖ వ్యాపారవేత్త షేక్ ఇస్మాయిల్, వైస్ ఎంపీపీ సామంతుల రవికుమార్‌రెడ్డి, షేక్ సలీంబాషా, ఎస్కే పటేల్, దొడ్డ మహీధర్‌రెడ్డి ఉన్నారు.

వైపాలెం ఎంపిడివోగా నాగేశ్వర ప్రసాద్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం ఎంపిడివోగా వైవి నాగేశ్వర ప్రసాద్ బాధ్యతలు చేపట్టారు. ఈయన నెల్లూరు జిల్లా పరిషత్ కార్యాలయం నుంచి బదిలీపై యర్రగొండపాలెం వచ్చారు. ఇప్పటి దాకా ఇక్కడ ఎంపిడివోగా పని చేసిన ఎం రంగసుబ్బ రాయుడు నెల్లూరుకు బదిలీ అయ్యారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం శాఖా గ్రంథాలయం ఆధ్వర్యంలో వేసవి శిక్షణా శిబిరంలో భాగంగా విద్యార్థులకు శనివారం వివిధ ఆటల పోటీలు నిర్వహించారు. గ్రంధపాలకురాలు కటికల ఝాన్సీ ఆటల ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సంధర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన జాతీయ నాయకులు, ఇతర బొమ్మలను అందంగా గీశారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

42 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ఒంగోలు ఎస్పీ మల్లికగర్గ్, జాయింట్ డైరెక్టర్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు మార్కాపురం స్పెషల్ ఎన్‌ఫోర్సుమెంట్ బ్యూరో అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎ శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యంలో యర్రగొండపాలెం ఎస్ఈబి స్టేషన్ ఇంచార్జి సిఐ పద్మజ తన సిబ్బందితో శనివారం యర్రగొండపాలెం పట్టణంలో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పుల్లలచెరువు రోడ్డులో కంచర్ల కేశవులు అనే వ్యక్తి దగ్గర 42 క్వాటర్ బాటిళ్లను కనుగొని స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిని అరెస్టు చేశారు. ఈ దాడులలో మార్కాపురం డిటిఎఫ్ కానిస్టేబుల్స్ యం బాల రంగయ్య, వై చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

హిందూపురం శాసన సభ్యులు, ప్రముఖ హీరో నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధనరావు సూచన మేరకు ఒంగోలు నియోజకవర్గం టిడిపి నాయకులు స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో కేకును కోసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ ఎన్టీఆర్ సినీ రంగ వారసత్వాన్ని హీరో బాలకృష్ణ పుణికి పుచ్చుకున్నారని, సినీ రంగంలో బాలయ్య బాబు డైలాగులకు ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరుగెడుతాయన్నారు. ఆబాలగోపాలాన్ని మంత్ర ముగ్దుడ్ని చేసే నటనతో బాలకృష్ణ అలరింపజేస్తారని, రాజకీయ రంగంలోని తండ్రి ఎన్టీఆర్‌కి తగ్గ తనయుడిగా రాజకీయాలను అందిపుచుకున్నారన్నారు. కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, షేక్ కఫిల్ బాషా, బండారు మదన్, దాయినేని ధర్మ, ఆర్ల వెంకటరత్నం, టి రమాదేవి, టి అనంతమ్మ, నిడమానూరి పావని, టివి శ్రీరామమూర్తి, పసుపులేటి సునీత, మండవ లావణ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ట్రూఅప్ ఛార్జీల పేరుతో ప్రజలపై భారం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు


మాట్లాడుతున్న గూడూరి ఎరిక్షన్‌బాబు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

వైసిపి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ఎనిమిదిసార్లు విద్యుత్ చార్జీలు పెంచటమే కాకా మరోమారు తొమ్మిదో విడత సర్దుబాటు, ట్రూఅప్ చార్జీల పేరుతో రూ.6 వేల కోట్ల భారాన్ని మోపటం సరికాదని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శనివారం యర్రగొండపాలెంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సర్దుబాటు పేరుతో రెండు నెలలకు ఒకసారి పెంచిన విద్యుత్ చార్జీలను తక్షణమే విరమించాలని ఆయన డిమాండ్ చేశారు. నవరత్నాల పేరుతో సంక్షేమం అందిస్తామన్న జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగేళ్లలో తొమ్మిది విడతలుగా విద్యుత్ చార్జీలు పెంచి భారం మోపటం హేయమైన చర్య అని అన్నారు. వైసిపి అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తి లేదని ప్రజలను మోసం చేసారని ఆగ్రహం వ్యక్తంచేశారు. చంద్రబాబు నాయుడు ఐదు ఏళ్ల పాటు రాష్ట్రంలో ఏనాడూ విద్యుత్ చార్జీలు పెంచకపోగా నాణ్యమైన విద్యుత్‌ను అందించారన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఎప్పుడు కరెంటు వస్తుందో, పోతుందో తెలియడం లేదని ఎద్దేవా చేశారు. నూతన పరిశ్రమలు కూడా రాకుండా పోయాయని విమర్శించారు. కేంద్రం నుంచి రాయితీ పొందేం దుకు రైతుల మోటర్లకు మీటర్లు బిగించారని, దీని వలన రైతులు తీవ్ర ఇబ్బందులు గురికావాల్సి వస్తుందన్నారు. ఎస్సీలకు 200 యూనిట్లు ఉచిత కరెంటును చంద్రబాబు ప్రవేశపెడితే జగన్మోహన్ రెడ్డి ఎస్సీ పాలెం లో ఉన్నటువంటి వారికే ఈ పథకం వర్తిస్తుందని ముడి పెట్టడం సరికాదన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి బోడా చెన్న వీరయ్య, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి, నాయకులు కంచర్ల సత్యనారాయణ గౌడ్, తోటా మహేష్ నాయుడు, ఎం చిన్న మంత్రూ నాయక్, గురిజేపల్లి జిలాని, చెవుల అంజయ్య, కామేపల్లి వెంకటేశ్వర్లు, సర్పంచ్ బోడా శ్రీశైలపతి నాయుడు, చంటి తదితరులు పాల్గొన్నారు.

జీతాల కోసం ఎదురుచూపులు

పారిశుధ్య కార్మికులకు అందని వేతనాలు

ప్రజాశక్తి-పిసిపల్లి

పారిశుధ్య కార్మికులు జీతాల కోసం ఎదురు చూస్తున్నారు. ఒకే పంచాయతీలో పని చేస్తున్న కార్మికులకు రకరకాలుగా జీతాలు చెల్లిస్తున్నారు. ఓ వితంతు మహిళకు 5 సంవత్సరాల కాలంలో నాలుగు నెలలకు మాత్రమే జీతాలు చెల్లించారు. ఈ విధంగా పారిశుధ్య కార్మికులు జీతాలు లేక అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రంలోని పిసిపల్లి పంచాయితీలో నలుగురు మహిళలతోపాటు ఒక పురుషుడు కూడా పని చేస్తున్నారు. వీరికి సక్రమంగా జీతాలు చెల్లించలేదు. పారిశుధ్య కార్మికులను పిసిపల్లి పంచాయితీలో 5 సంవత్సరాల నాడు నియమించారు. వీరిలో పరిశపోగు భాగ్యమ్మ వితంతురాలు. ఆమెను నియమించినప్పటి నుండి ఇప్పటి వరకు నాలుగు నెలలకు మాత్రమే జీతాలు చెల్లించారు. చెరుకూరి ఆశీర్వాదంకు 9 నెలలుగా జీతాలు లేవు. పని చేసే కార్మికులందరికీ సక్రమంగా జీతాలు ఇవ్వడం లేదు. వచ్చిన నిధులు అందరికీ సమానంగా కాకుండా ఒక్కోక్కరికి ఒక్కోక్క విధంగా చెల్లిస్తున్నారు. వీరిలో భాగ్యమ్మ పరిస్థితి మరీ దారుణం. గతంలో దేవమ్మ అనే కార్మికురాలికి కూడా సక్రమంగా జీతాలు చెల్లించలేదు. ఈమధ్య కాలంలో ఆమెకు జీతాలు చెల్లించారు. ఈ విధంగా పిసిపల్లి పంచాయితీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు నెలనెలా సక్రమంగా జీతాలు చెల్లించడం లేదు. అధికారులు స్పందించి ఇప్పటికైనా కార్మికులకు వేతనాలు చెల్లించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే స్వామి

ప్రజాశక్తి-కొండపి

కొంపి మండల కేంద్రానికి చెందిన టిడిపి నాయకుడు నన్నూరి సుబ్బరామయ్య, విజయకుమారిల కుమారుడు చంద్రశేఖర్ మరియు జరుగుమల్లి మండలం చతుకుపాడు గ్రామానికి చెందిన పోకూరి మాధవరావు, రవణమ్మల కుమార్తె వెంకటశరణ్య వివాహానికి శాసనసభ్యులు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి దామచర్ల సత్య హాజరై.. ఆశీర్వదించారు. ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ సతీమణి నాగసత్యలత కూడా వివాహ కార్యక్రమానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించారు.

ఐటిడిసి అధ్యక్షులు కిరణ్‌కు చంద్రబాబు ప్రశంస

ప్రజాశక్తి-కొండపి


కిరణ్‌ను ప్రశంసిస్తున్న చంద్రబాబు

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం మంగళగిరిలో జరిగిన 'సోషల్ మీడియా' అభినందన సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు చేతుల మీదుగా కొండపి మండల ఐటిడిసి అధ్యక్షులు బూదవాటి కిరణ్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ప్రశంసా పత్రం అందుకోవటానికి సహకరించిన ఎమ్యెల్యే స్వామికి, తేదేపా రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి దామచర్ల సత్యకి, కొండపి మండల తెలుగుదేశం పార్టీ నాయకులకు బూదవాటి కిరణ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తప్పనిసరి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి కొనకనమిట్ల వైద్యాధికారి ఎస్.పి.బాలయ్య గ్రామస్తులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మండలంలోని గనివెనపాడు వైద్యశాఖ ఆధ్వర్యంలో గ్రామస్తులతో మహిళా వైద్యాధికారి కె.సురేఖ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. అనంతరం రోగులకు బిపి, షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు ఉచితంగా అందజేశారు. ఈ నెల 13న కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎవ్వరైనా శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి గుంటూరు జిల్లా పెద్దకాని శంకర్ నేత్రాలయంలో ఉచితంగా ఆపరేషన్లు చేయడం జరుగుతుందని వైద్యాధికారి ఎస్‌పి.బాలయ్య తెలిపారు. ఈ అవకాశాన్ని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సర్పంచి పాలూరి లక్ష్మీవెంకటేశ్వర్లు, మహిళా వైద్యాధికారి కె.సురేఖ పాల్గొన్నారు.

ఘనంగా బాలకృష్ణ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేసా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతి రవికుమార్, దేపూరి మస్తాన్, కిరణ్, ముక్కోడి పాలెం నాయకులు ముక్కు ప్రసాదు మండలంలోని తెలుగుయువత పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: యర్రగొండపాలెంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ చిన్నవలి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ముందుగా కేక్ కట్ చేశారు. నాయకులకు, కార్యకర్తలకు పంచి పెట్టారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా నాయకులు షేక్ చిన్నవలి, టిడిపి మండల అధ్యక్షులు చేకూరి సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి బోడా చెన్న వీరయ్య, పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్‌వలి పాల్గొన్నారు.

టంగుటూరు: టంగుటూరు గ్రామ, మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కుమారుడు, హిందూపూర్ శాసనసభ్యులు, ప్రముఖ సినీ హీరో నందమూరి బాలకష్ణ జన్మదిన వేడుకలను అభిమానులు టంగుటూరులో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక సింగరాయకొండ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో బాలకష్ణ వీరాభిమాని అరికట్ల వెంకటస్వామి చేతులమీదుగా కేక్ కత్తిరించి అభిమానులకు పంచిపెట్టారు. అనంతరం టిడిపి నాయకులు బాలకష్ణ నాయకత్వ లక్షణాలను, ఔదార్యాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు పట్టణ టిడిపి అధ్యక్షులు కామని నాగశ్రీను, మండల తెలుగు యువత అధ్యక్షులు అబ్బూరి అభిషేక్, టిడిపి నాయకులు కామని శ్రీను, కుందేటి వెంకట్రావు, పెరికల దయానందం, ధర్నాసి బ్రహ్మానందం, బ్రహ్మయ్య, ఆనంద్, వంశీ, అనిల్, రవితేజ, రాము పాల్గొన్నారు.

'పేస్'లో నేడు ప్రాంగణ ఎంపికలు

ప్రజాశక్తి-టంగుటూరు

మండలంలోని వల్లూరు సమీపంలో ఉన్న పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో హైదరాబాదుకు చెందిన ప్రముఖ 24/7, ఎ1 సంస్థచే ఆదివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ తెలిపారు. ప్రకాశం జిల్లాలోని అన్ని డిగ్రీ, ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 2022 - 23 బ్యాచ్ ల విద్యార్థులు ఈ ప్రాంగణ ఎంపికలకు అర్హులుగా పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు వారి యొక్క పూర్తి బయోడేటా తో ఆదివారం ఉదయం 9 గంటలకు పేస్ ఇంజనీరింగ్ కళాశాల, వల్లూరు నందు హాజరు కావాలన్నారు. ఇతర వివరములకు 6281432728 నెంబర్‌ను సంప్రదించాలని కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ సూచించారు.

నేడు కొండపిలో మెగా నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-కొండపి

వరికూటి మాలకొండయ్య-కోటమ్మ దంపతుల జ్ఞాపకార్థం ఈ నెల 11న ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు వైసిపి కొండపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు, వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ వరికూటి అమృతపాణి ఓ ప్రకటనలో తెలిపారు. పెదకాకాని శంకర్ కంటి ఆసుపత్రి, వరికూటి చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అంధత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిబిరంలో పిల్లలు, పెద్దలు, వృద్ధులకు ఉచిత వైద్యం చెప్పారు. ఎంపిక చేసిన రోగులకు ఉచితంగా కంటి ఆపరేషన్ చేయించడంతో పాటు భోజనం, ప్రయాణ వసతి సౌకర్యాలు శంకర కంటి ఆసుపత్రి వారు సమకూరుస్తారని తెలిపారు.

అంగన్‌వాడీల ర్యాలీ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పిల్లల జీవితంలో మొదటి ఆరు సంవత్సరాలు అత్యంత విలువైనవని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కెవి సుబ్బమ్మ అన్నారు. శనివారం పుల్లలచెరువు మండలంలోని నాయుడుపాలెంలో గల అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో జన భాగీదారీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్భంగా కెవి సుబ్బమ్మ మాట్లాడుతూ పిల్లలు మూడేళ్ల వరకు తల్లి వడికి, ఇంటికి పరిమితమై తరువాత బయట ప్రపంచాన్ని అర్థం చేసుకునే ప్రయత్నాన్ని మొదలుపెడతారని తెలిపారు. ప్రాథమిక స్థాయిలో తల్లిదండ్రులు, ఇతర కుటుంబ సభ్యులు సమాజంలోని వారి ప్రవర్తన పిల్లల శారీరక, మానసిక, వ్యక్తిత్వ వికాసంపై ప్రభావం చూపుతుందని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలకు సమాజంలోని పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాల అవశ్యకతపై అవగాహన పెంపొందించడానికే జన భాగీదారీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రసన్న, శ్యామల, జయమ్మ, కాశమ్మ, అయా నాగమ్మ, తల్లిదండ్రులు, కిషోర బాలికలు పాల్గొన్నారు.

చిన్నదోర్నాలలో అన్నదానం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాల మండలంలోని చిన్న దోర్నాల గ్రామంలో శనివారం శ్రీ పట్టాభి సీతారామ, వినాయక, ఆంజనేయ, బోగలంమ్మ విగ్రహాల ప్రతిష్ట నరసింహా స్వామి శాస్త్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం సీతారామా కళ్యాణం నిర్వహించి హోమం, యోగాలు చేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ సంధర్భంగా చాన్న దోర్నాలతో పాటు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చి విగ్రహ ప్రతిష్ఠను తిలకించారు. విగ్రహ ప్రతిష్ట సంధర్భంగా ఆ గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

నేడు దోర్నాలలో 'గడపగడపకూ..'

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండల కేంద్రమైన పెద్దదోర్నాల పట్టణంలోని సచివాలయం-1 పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో నిర్వహిస్తున్నట్లు ఎంపిడివో విజయ, వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి శనివారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హాజరవుతారని చెప్పారు. మండల స్థాయి అధికారులంతా హాజరు కావాలని వారు కోరారు.


ముసలయ్యను పరామర్శిస్తున్న దారపనేని

ముసలయ్యను పరామర్శించిన 'దారపనేని'

ప్రజాశక్తి-పామూరు

పామూరు మండలంలో ప్రముఖ ఉపాధ్యాయులు బిటిఏ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మెడబలిమి ముసలయ్య ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ వైద్యం చేయించుకొని స్వగ్రామానికి తిరిగి వచ్చారు. ఈ సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసి ఛైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శనివారం ముసలయ్య స్వగహానికి వెళ్లి పరామర్శించారు. ముసలయ్యను ఆరోగ్యానికి సంబంధించిన పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో నాగేంద్రం, కౌలూరి ఖాజా రహమతుల్లా, వెంకటేశ్వర్లు ఉన్నారు.



క్యారమ్స్ ఆడుతున్న చిన్నారులు

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-పెదదోర్నాల

పెద్దదోర్నాల పట్టణంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి శిక్షణ శిబిరంలో భాగంగా శనివారం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా క్యారమ్స్, స్కిప్పింగ్, లూడో సాంగ్స్, డిబేట్ మొదలగు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఆదివారం ముగింపు సభలో బహుమతులు అందజేస్తామని గ్రంథపాలకుడు వై వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ముగింపు సభలను గ్రామ పెద్దలు, పాఠకులు పాల్గొని జయప్రదం చేయలని ఆయన కోరారు.

పొగాకు కిలో గరిష్ఠ ధర రూ.241

ప్రజాశక్తి-కొండపి

కొండపి వేలం కేంద్రంలో శనివారం నాడు గరిష్ఠ దర కిలో రూ.241 పలికిందని వేలం నిర్వహణాదికారి ఎస్.రామారావు తెలిపారు. గరిష్ఠ ధర రూ.241 మూడు కంపెనీల వారు 120 బేళ్లను కొనుగోలు చేయడం జరిగిందన్నారు. అందులో షేక్ మహ్మద్ సాహెబ్13 బేళ్లు, సూర్య ఎంటర్‌ప్రైజస్ 28 బేళ్లు , డెక్కన్ కంపెనీ వారు 76 బేళ్లు కొనుగోలు చేయడం జరిగింది. వేలం కేంద్రానికి కామేపల్లి పచ్చవ గ్రామాలకు చెందని రైతులు 887 బేళ్లను అమ్మకానికి ఉంచారు. అందులో 836 బేళ్లు కొనుగోలు చేయగా మిగిలిన 51 బేళ్లు వివిద కారణాల చేత ఇంటికి తిరుగుముఖం పట్టాయి. గరిష్ఠ ధర రూ.241, కనిష్ఠ ధర రూ.150 , సరాసరి ధర రూ.227.79 పలికిందన్నారు.

ఆకట్టుకుంటున్న మినీ మేనిఫెస్టో

మార్కాపురంలో టిడిపి నాయకుల చర్చా కార్యక్రమం

ప్రజాశక్తి-మార్కాపురం

టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో మహిళలు, యువకులను ఆకట్టుకుంటోందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. శనివారం మార్కాపురం పట్టణంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 'భవిష్యత్తుకు గ్యారెంటీ' పేరుతో ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోపై చర్చ కార్యక్రమం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా మార్కాపురం నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకులు శ్రీ బాజీ చౌదరి విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ టిడిపి మినీ మేనిఫెస్టో మహిళలను, యువతను, వెనకబడిన వర్గాలను బాగా ఆకట్టుకుంటోందని అన్నారు. ప్రతి మహిళకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పంపిణీ, ఆర్టీసీ బస్సుల్లో ప్రతి మహిళకు ఉచిత ప్రయాణం, తల్లికి వందనం పేరుతో ప్రతి తల్లికి ఏడాదికి 15 వేల రూపాయలు, 18



మాట్లాడుతున్న కందుల రామిరెడ్డి

సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు 1,500 రూపాయలు, యువతకు 25 లక్షల ఉద్యోగాలు, వెనుకబడిన వర్గాల రక్షణకు ప్రత్యేక చట్టం కార్యక్రమాలు సమాజంలో గొప్ప మార్పులకు నాంది పలకబోతున్నాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం నియోజకవర్గ పోల్ మేనేజ్మెంట్ క్లస్టర్ ఇన్చార్జి కందుల రామిరెడ్డి, రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జున, ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సత్యనారాయణ, ప్రకాశం జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు కంచర్ల కాశయ్య, మార్కాపురం పట్టణ పార్టీ అధ్యక్షులు డాక్టర్ మౌలాలి, తర్లుపాడు మండల పార్టీ అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, పొదిలి పట్టణ అధ్యక్షులు ముల్లా ఖుద్దూస్, పొదిలి మండల పార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్ రెడ్డి, మార్కాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి కామసాని రామిరెడ్డి, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కనిగిరి బాల వెంకటరమణ, టిఎన్టియుసి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి దూదేకుల మస్తాన్, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పి గోపీనాథ్ చౌదరి, మార్కాపురం ఏఎంసీ మాజీ చైర్మన్ కాకర్ల శ్రీనివాసులు, పొదిలి ఏఎంసీ మాజీ చైర్మన్ చప్పిడి రామలింగయ్య, సాధికార కమిటీ సభ్యులు మట్టం వెంకటేశ్వర్లు, గూడూరు వెంకటేశ్వర్లు, క్లస్టర్ ఇన్చార్జులు, యూనిట్ ఇన్ఛార్జులు, బూత్ ఇన్ఛార్జులు, రాష్ట్ర కమిటీ సభ్యులు జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు, గ్రామ కమిటీ సభ్యులు, బూత్ కమిటీ సభ్యులు, తెలుగు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు అండగా పద్మ భాస్కర్ ఫౌండేషన్

ప్రజాశక్తి-చీరాల

పేదలకు చేయూతను అందిస్తూ వారి అవసరాలను గుర్తించి పద్మా భాస్కర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామని, అందులో భాగంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి, సంక్షేమానికి తమవంతు ఆర్థిక సహకారాలను అందిస్తున్నామని పద్మభాస్కర్ ఫౌండేషన్ ఫౌండర్ ఘంటా అనిల్ కుమార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పేదల విద్యాభివృద్ధికి ప్రోత్సాహక నగదు బహుమతులు ప్రతి ఏటా అందిస్తున్నామని అన్నారు. ఈ ఏడాది పర్చూరు నియోజకవర్గంలోని ప్రభుత్వ హైస్కూళ్లల్లో పదిలో ఉత్తమ ప్రతిభ చూపిన పేద విద్యార్థులకు పద్మభాస్కర్ ఫౌండేషన్ ద్వారా ది



వివరాలు వెల్లడిస్తున్న ఘంటా అనిల్ కుమార్

ఘంటా విజ్ఞానం క్యాష్ ప్రైజ్ అవార్డు పేరుతో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందిస్తున్నామన్నారు. అలానే ఇంగ్లీషుపై పట్టు సాధించేందుకు ఇంగ్లీషు డిక్షనరీలు కూడా అందిస్తున్నామని అన్నారు.

ప్రజా సంక్షేమమే సిఎం జగన్ ధ్యేయం: మోపిదేవి



గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యుడు మోపిదేవి వెంకటరమణ

ప్రజాశక్తి-రేపల్లె

ప్రజా సంక్షేమమే జగనన్న ధ్యేయమని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు అన్నారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపలో సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మోపిదేవి మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి దేశంలోని ఏ రాష్ట్రంలోనూ జరగడంలేదని, సీఎం జగన్ ఆలోచన ద్వారా రాష్ట్రం ప్రగతి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గడపకూ సంక్షేమం చేరాలన్నదే ముఖ్యమంత్రి ఆశయమని అన్నారు. ప్రతి గడప క్షేమంగా, ఆనందంగా ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయమని చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రికి అండగా నిలవాలని కోరారు. మరోపక్క ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎక్కడికక్కడే అధికారులను ఆదేశిస్తున్నారు. పేదల స్థితిగతులు మార్చేందుకు వివిధ పథకాల ద్వారా కోట్ల రూపాయలు లబ్ధిదారుల ఖాతాలలో నేరుగా జమ చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కట్టామంగా సుబ్బారావు, మోపిదేవి రాజీవ్, బుడా చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, పట్టణ కన్వీనర్ గడ్డం రాధాకృష్ణమూర్తి, వైస్ చైర్మన్లు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారం కోసమే 'గడప గడపకూ'..

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శాసనసభ్యులు టిజెఆర్ సుధాకర్‌బాబు తెలిపారు. రెండో రోజైన శనివారం మండలంలోని నిడమానూరు గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా అని అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. నాలుగు సంవత్సరాల కాలంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి దంపతులు, సర్పంచ్ వడ్డిముక్కల శ్రీను, ఉపసర్పంచ్ రమణారెడ్డి, రైతు విభాగపు నాయకులు మారెడ్డి సుబ్బారెడ్డి, పులిచర్ల పరందామిరెడ్డి, పోలవరపు శ్రీమన్నారాయణ, ఈదుమూడి సొసైటీ చైర్మన్ కూనం పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో ఎమ్మెల్యే టిజెఆర్



బహుమతులు అందుకున్న చిన్నారులు, అందజేసిన శ్రీనివాస్

చిన్నారులకు బహుమతులు అందజేత

ప్రజాశక్తి-పిట్టలవానిపాలెం

పిట్టలవానిపాలెం మండల కేంద్రంలో గల శాఖా గ్రంథాలయంలో గత నెల మే 8వ తేదీ నుంచి నిర్వహిస్తున్న వేసవి శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారని గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులకు కథలు చెప్పటం, లెమన్ స్పూన్, క్విజ్, డ్రాయింగ్, మ్యూజికల్ చైర్స్, వ్యాసరచన, వక్తృత్వం మొదలగు పోటీలు నిర్వహించామని తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు గ్రంథాలయ అధికారి మోర్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయంలో పూర్వం చదువుకొని ప్రస్తుతం హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న శ్రీమతి సూరే అనూష మాట్లాడుతూ తాను గ్రంథాలయం ఉపయోగించుకోవటం వలన ఎంతో ప్రయోజనం పొందినట్లు తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ మున్నం చిన్న సుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయం వల్ల ప్రయోజనాలను విద్యార్థులకు తెలియజేశారు. గ్రంథాలయ అధికారి మాట్లాడుతూ ఈ సమ్మర్ క్యాంపులో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులకు, సమ్మర్ క్యాంపునకు పంపిన తల్లిదండ్రులకు తన కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

నైపుణ్యాలను వెలికితీసేలా విద్యాబోధన

- సూర్యలంక కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బి నాగేశ్వరరావు

ప్రజాశక్తి-చీరాల

నూతన జాతీయ విద్యావిధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు జి20 జన్‌భాగీధరి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా వివిధ అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు సూర్యలంక కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపాల్ బొలిమెర నాగేశ్వరరావు తెలిపారు. ప్రాథమిక అక్షరాస్యత సంఖ్యాశాస్త్రం, యోగ్యత ఆధారిత విద్య, ఇంక్యూసివ్ ఎడ్యుకేషన్, వృత్తి విద్య, ప్రయోగాత్మక అభ్యాసం అంశాలపై ప్రభాత్‌ఫేరీ, సైకిల్ ర్యాలీ, ఆర్ట్, డ్రాయింగ్, రంగోలి, ఫిల్మ్‌షో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థుల్లో బట్టిపట్టే విధానానికి స్వస్తిపలికి సృజనాత్మకతను వెలికి తీసేందుకు, మారుతున్న సాంకేతిక నైపుణ్యాలపై అవగాహన కల్పించేవిధంగా విద్యాబోధన చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

పాతమాగులూరులో గడప గడపకూ..

ప్రజాశక్తి-సంతమాగులూరు

పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా, సంక్షేమాన్ని పేదల ఇంటి గడప గడపకూ చేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందని రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్, అద్దంకి నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. శనివారం మండలంలోని పాతమాగులూరు ఎస్సీ కాలనీలో మూడో విడత గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా కాలనీ నాయకులు ప్రసాద్, జిర్రా విజయ్‌బాబు ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. స్థానిక నాయకులు, అధికారులు, వాలంటీర్లతో కలిసి చైతన్య గడప గడపకూ వెళ్లి వారి కుటుంబాలకు అందుతున్న సంక్షేమ ఫలాలను తెలుసుకుంటూ కార్యక్రమాన్ని కొనసాగించారు. శాఖల వారీగా గ్రామానికి చేకూరిన లబ్ధిని సచివాలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలలో తిరిగి వైసీపీ ప్రభుత్వాన్ని గెలిపించి విజయభేరి మోగించాలని లబ్ధిదారులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ చింతా రామారావు, ఎంపీపీ ఏనుబర్ల ఎల్లమంద, నాయకులు బండి కోటిరెడ్డి, బి కృష్ణారెడ్డి, ఓబులరెడ్డి, జిర్రా విజయబాబు, పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

బండలాగుడు పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కొత్తపట్నం

అల్లూరు గ్రామంలో రాష్ట్రస్థాయి ఎడ్ల బండలాగుడు పోటీలను ఎంపీపీ అంజిరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు వీరెపల్లి రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ శాంతారావు, వైస్ ప్రెసిడెంట్ సుబ్బారెడ్డి, నిర్వాహకులు బంక శ్రీను, దాసరి కొండయ్య, జూపూడి కిరణ్, జజ్జర బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ బోల్తా.. ఒకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-సిఎస్ పురం రూరల్

ప్రమాదవశాత్తు మోటార్ సైకిల్ బోల్తా పడి శీలంవారిపల్లి గ్రామానికి చెందిన కొట్టే దినేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. కొట్టే దినేష్ సీలంవారిపల్లి నుంచి కంభంపాడు వెళుతుండగా కొవిలంపాడు సమీపంలో రోడ్డుపై అడ్డుగా పడివున్న చెట్టును ఢీకొట్టడంతో మోటార్ సైకిల్ బోల్తా పడింది. తీవ్ర గాయాలైన దినేష్‌ను పామూరు వైద్యశాలకు తరలించారు. మూడు రోజులుగా రోడ్డుపై అడ్డుగా పడివున్న చెట్టును తొలగించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్య వైఖరిపై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం జగన్ చెప్పాడంటే చేస్తాడంతే..

మంత్రి ఆదిమూలపు సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చెప్పాడంటే చేస్తాడని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. పుల్లలచెరువులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పుల్లలచెరువులోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. గ్రామ సచివాలయ ఉద్యోగులు, వలంటీర్ల ద్వారా పథకాల లబ్ధిపొందిన వారికి బుక్‌లెట్స్‌ను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదరించాలనే లక్ష్యంతో పరిపాలన సాగిస్తున్న సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, ప్రజలకు సేవలు అందించే ఉద్యోగుల కుటుంబాలను కూడా ఆదరిస్తున్నారన్నారు. జగన్‌ది ఉద్యోగుల ఫ్రెండ్లీ ప్రభుత్వం అని, అందుకే పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం సీపీఎస్ రద్దు చేశారని గుర్తు చేశారు. ప్రధానంగా ఉద్యోగులకు భద్రత, భరోసానిచ్చే విధంగా జీపీఎస్‌ను అమల్లోకి తీసుకొచ్చారని, ఉద్యోగులు అడక్కుండానే 12వ పీఆర్సీ నియామకం చేశారని చెప్పారు. ఉద్యోగులకు మేలు చేసే ప్రభుత్వం జగన్‌ది అయితే ఉద్యోగుల్ని మోసం చేసే చరిత్ర చంద్రబాబుదని తెలిపారు. లోకేష్ సెల్ఫీ దిగలేదని కోడిగుడ్లు వేస్తే ప్రభుత్వానికేంటి సంబంధం అని ప్రశ్నించారు. వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోకు సంబంధించి ఇప్పటికే 99 శాతం హామీల్ని మా ప్రభుత్వం అమలు చేసిందన్నారు. 2014కు ముందు ఉన్న కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరిస్తామని జగన్ ఆనాడు పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఈ రోజు సుమారు 10 వేల పైచిలుకు కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ నిర్ణయం తీసుకున్నారన్నారు. గత టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో కాంట్రాక్ట్ ఉద్యోగులందర్నీ క్రమబద్ధీకరిస్తామని చంద్రబాబు వాగ్దానం చేసి, మంత్రివర్గ కమిటీల పేరుతో కాలయాపన చేసి, ఐదేళ్ల అధికారం ముగిసినా అమలు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మండల కన్వీనర్ బోగోలు వెంకట సుబ్బారెడ్డి, ఎంపిటిపి లింగంగుంట్ల రాములు, సచివాలయ కన్వీనర్ దోమకాళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు కొర్లకుంట్ల జానకీరఘు, దాసి హనుమంతరావు, తహశీల్దార్ కె దాసుతో పాటు మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి ఆదిమూలపు సురేష్

'ఉపాస్'లో అరుదైన లాప్రోస్కోపిక్ ఆపరేషన్

ప్రజాశక్తి-ఒంగోలు

ఒంగోలు నగరంలోని ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన ఆపరేషన్‌ను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ విషయాన్ని వైద్యులు వెల్లడించారు. ప్రముఖ సర్జికల్ గాస్ట్రో ఎంటిరాలజిస్టు డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు మాట్లాడుతూ 73 సంవత్సరాల వయసు గల సుబ్బమ్మ అనే మహిళ గత ఎనిమిది సంవత్సరాలుగా తిన్న ఆహారం రిఫ్లక్స్ ద్వారా బయటకు రావడం, బాగా దగ్గు రావటం వంటి సమస్యలతో బాధపడుతోందన్నారు. చాలా హాస్పటల్స్ చుట్టూ తిరిగినా సమస్య పరిష్కారం కాలేదన్నారు. కొద్ది రోజుల క్రితం ఉపాస్ హాస్పటల్‌కు రావడం జరిగిందన్నారు. ఆమె బాధపడుతున్న సమస్యను గుర్తించడం జరిగిందన్నారు. అన్నవాహికకు సంబంధించిన 'హయాటస్ హెర్నియా'గా గుర్తించి లాప్రోస్కోపిక్ నిస్సెన్స్ ఫండప్లికేషన్ అనే అడ్వాన్స్‌డు లాపరోస్కోపి సర్జరీ ద్వారా ఎంతో కష్టతరమైన అరుదైన ఈ ఆపరేషన్‌ను ఏ విధమైన కాంప్లికేషన్స్ లేకుండా విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. మూడో రోజునే డిశ్చార్జి కూడా చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు కృషిని అభినందించారు. విలేకరుల సమావేశంలో హాస్పిటల్ డైరెక్టర్లు డాక్టర్ ఉమాపతిచౌదరి, డాక్టర్ ప్రకాష్ చవల, డాక్టర్ అనిల్‌కుమార్, డాక్టర్ శ్రీనివాసరావు అనపర్తి, డాక్టర్ పవన్ కాకాని, హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ ఉప్పలపాటి శ్రీనివాసులు

రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ సమస్యలు

- వ్యవసాయ మీటర్లకు స్మార్ట్ మీటర్లు
- టిడిపి ఒంగోలు నియోజకవర్గ నాయకుల విమర్శ



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో విద్యుత్ సమస్యలు రోజురోజుకీ పెరుగుతున్నాయని టిడిపి ఒంగోలు నియోజకవర్గ నేతలు విమర్శించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాలు, రాష్ట్ర ఉపాధ్యక్షులు దామచర్ల జనార్దన్ రావు సూచనమేరకు వైసిపి ప్రభుత్వంలో విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ స్థానిక ఎన్టీఆర్ భవన్‌లో శనివారం ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి ఒంగోలు నియోజకవర్గ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యుత్ రంగ సమస్యలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయని, 2014లో చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చినప్పుడు విద్యుత్ లోటు అధికంగా ఉన్న రాష్ట్రాల్లో మొదటి మూడు స్థానాల్లో ఆంధ్రప్రదేశ్ ఉండేదన్నారు. టిడిపి పరిపాలించిన ఐదేళ్ళ కాలంలో ఒక రూపాయి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, టిడిపి మళ్ళీ అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచమని హామీ ఇచ్చిందన్నారు. సిఎం జగన్ నేడు వ్యవసాయదారులపై మరో కుంభకోణానికి తెరతీశారని, వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ విద్యుత్ మీటర్లు అని బిగిస్తున్నాడన్నారు. బాబాయ్ హత్య కేసులో నిందితుడైన అవినాష్ రెడ్డికి సంబంధించిన కంపెనీ షిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీకి ఈ కాంట్రాక్ట్‌ని కట్టబెట్టాడన్నారు. పదివేల రూపాయలు అయ్యే మీటర్‌కి రూ.32 వేలు చెల్లిస్తున్నారని, వ్యవసాయానికి మోటార్లు బిగించడమే రైతులకు ఉరితాడని తాము చెబుతూనే ఉన్నామన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి విద్యుత్ రంగ వినాశనానికి కారణమయ్యాడని విమర్శించారు ఈ చంద్రబాబు నాయుడు పిపిఏల ద్వారా విద్యుత్ కొనుగోలు చేస్తే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత పిపిఏలను రద్దు చేయాలని చూశాడని, కోర్టు మొట్టకాయలు వేస్తే ఆగాడన్నారు. దేశవ్యాప్తంగా యూనిట్ రూ.4లకు కొంటుంటే జగన్మోహన్ రెడ్డి దాదాపు 8 రూపాయలు పెట్టి విద్యుత్ కొంటున్నాడన్నారు. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇచ్చిన రేటింగ్స్ మొత్తం 52 ఉంటే ఆంధ్రప్రదేశ్ 50వ స్థానంలో ఉండటం సిగ్గుపడాల్సిన అంశమన్నారు. వినియోగదారులపై ట్రూ అప్ చార్జీలు, రకరకాల పేర్లతో బాదుడే బాదుడు కార్యక్రమం చేస్తున్నాడన్నారు. సిఎం జగన్ రెడ్డి ఇప్పటికే 7 సార్లు విద్యుత్ చార్జీలు పెంచాడని, ఈ రంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో కామేపల్లి శ్రీనివాసరావు, కొఠారి నాగేశ్వరావు, టివి శ్రీరామమూర్తి, షేక్ కపిల్ బాషా, టి అనంతమ్మ, ఆర్ల వెంకటరత్నం, తెలుగునాడు అంగన్‌వాడీ, డ్వాక్రా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పెద్దిశెట్టి వరలక్ష్మి, పసుపులేటి సునీత, టి.అనంతమ్మ, కె.హగ్గయ్యరాజ్ పాల్గొన్నారు.

రాజకీయ ఉద్రిక్తతలు

ఎన్నికల్లో గెలుపుకోసం రాజకీయ వ్యూహాలు తీవ్రమవుతున్నాయి. అవి కొన్నిచోట్ల ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. గ్రామాల్లో గ్రూపుల పోరును పెంచుతున్నాయి. ప్రజల మధ్య రాజకీయ విభజనలు స్పష్టంగా పెరుగుతున్నాయి. గ్రామాల్లో గొడవలకు దారితీస్తున్నాయి. నేతలు తమ రాజకీయ భవిష్యత్ కోసం కవ్వింపు వ్యూహాలకు దిగుతున్నారు. ఘర్షణలకు దారితీసే కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారు. తాజాగా కొండపి నియోజకవర్గంలో జరిగిన పరిణామాలే అందుకు అద్దం పడుతున్నాయి. కొండపి ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి వైసిపి ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు ఎంచుకున్న ఎజెండానే వివాదాలకు, ఘర్షణలకు దారితీసింది. రెండు, మూడు రోజుల పాటు ఉద్రిక్తతలకు తావిచ్చింది. అదే సమయంలో ఓ అంగన్‌వాడీ కార్యకర్త హత్య.. అది జరిగిన తీరు కూడా రాజకీయ గొడవలను మరింత పెంచింది. రెండు గ్రూపుల మధ్య ఆ గ్రామంలో చిచ్చురేపింది. అదే విధంగా సొంతపార్టీ నేతలూ ఘర్షణ పడ్డారు. శింగరాయకొండకు చెందిన వైసిపి నేత, వైద్యుడిపై దాడి పార్టీలోనే చర్చకు తావిచ్చింది. కేసులు పెట్టుకున్నారు. అధిష్టానం వరకూ ఈ గొడవ చేరింది. కారణాలేమైనా ఉనికి కోసం చేసే రాజకీయాలు ఎలా ఉంటాయో జనానికి తెలిసింది. కొండపి పాలకపక్షంలో ఐక్యత లేదు. ఎవరిదారి వారిదే.. దాన్నుంచి దృష్టి మళ్లించేందుకు వైసిపి ఇన్‌ఛార్జి ఇప్పుడు హఠాత్తుగా ఎమ్మెల్యే స్వామి ఇంటి ముట్టడికి పిలుపునిచ్చారు. వాస్తవానికి అవినీతి జరిగితే నిరూపించే అవకాశం, అధికారం ఇప్పుడు వైసిపికే ఉంది. మంత్రి ఆదిమూలపు సురేష్ కూడా ఓ ప్రకటన ఇచ్చి వదిలేశారు. ఇదంతా తంతుగా సాగే ప్రక్రియ. ఇందులో పార్టీల్లో దిగువస్థాయిలో ఉండే కార్యకర్తలే ఆవేశాలకు గురై నష్టపోతుంటారు. నేతల రాజకీయాలకు బలవుతుంటారని గుర్తించాలి. ఏదేమైనా జిల్లాలో ఇప్పటి వరకూ లేని పరిస్థితులు తాజాగా కొండపి నియోజకవర్గంలో చోటుచేసుకున్నాయి. అక్కడ రాజకీయభవిష్యత్ చిత్రపటం ఎలా ఉంటుందో ఈ ఘటనలే విదితం చేస్తున్నాయి.



తాజాగా ఇద్దరు సీనియర్ నేతలు కరణం బలరాం, బాలినేని శ్రీనివాసరెడ్డి ఒంగోలులో భేటీ అయ్యారు. కరణం ఇంటికి బాలినేని వెళ్లారు. ఈ భేటీ సాధారణవేనంటున్నా చీరాల, పర్చూరు నియోజకవర్గ రాజకీయ అంశాలు ఎజెండాగా ఉన్నట్లు చెబుతున్నారు. చీరాలకు చెందిన పలువురు పార్టీ నేతలు కూడా వచ్చారు. చీరాల కేంద్రంగా సాగే రాజకీయ వ్యూహాల్లో భాగంగానే ఈ భేటీ సాగినట్లు చర్చ సాగుతోంది. ఏదేమైనా వీరిద్దరి భేటీ వైసిపిలోనూ కీలక అంశంగా చర్చకు దారితీసింది. భవిష్యత్‌లో ఉమ్మడి ప్రకాశంలో ఏ నిర్ణయం తీసుకోవాలన్నా వీరిద్దరే కీలకమనే సంకేతాలు కూడా ఇస్తున్నారు. సిఎం జగన్‌ను కలిశాక బాలినేని ఇంకా మౌనం వీడలేదంటున్నారు. తన పని తాను చేసుకుని పోతున్నారు. పార్టీలోని ఇతర నేతలతో కొంత దూరంగానే ఉంటున్నారనే చర్చ ఉంది. ప్రస్తుతానికి బాలినేని రాజకీయం ఒంగోలుకే పరిమితమైనా భవిష్యత్‌లో ఎలాంటి పంథా అనుసరించనున్నారనేదీ చూడాలి.

ఎంపీ మాగుంట తనయుడికి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. బెయిల్ మంజూరు చేసినా దాని గడువు కుందించారు. వారం రోజుల్లో సరండర్ కావాలని కోర్టు ఆదేశాలు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం చేతిలో ఉండే ఈడీ కఠినంగానే వెళుతోంది. బెయిల్ రాకుండా అన్ని రకాలుగా అడ్డుకుంటోంది. అంటే బిజేపి తన రాజకీయవ్యూహం అమలులో గట్టిగానే ఉందని స్పష్టమవుతోంది. ఈ పరిణామాలు జిల్లా రాజకీయాల్లోనూ చర్చకు తావిస్తున్నాయి. మాగుంట రాజకీయ భవితవ్యంపైనా చర్చ సాగుతోంది. ఎన్నికల్లో పోటీకి ఆటంకాలు వస్తున్నాయా? వాటిని మాగుంట ఎలా అధిగమిస్తారనేదీ ఆయన వర్గీయుల్లో ఉత్కంఠ చర్చకు తావిస్తోంది. మాగుంట ప్రస్తుతం లిక్కర్ కేసుపైనే తర్జనభర్జన పడుతున్నారు. బయటపడేందుకు అన్ని మార్గాలూ అన్వేషిస్తున్నారు.

ఎండలు తీవ్రంగానే ఉన్నాయి. బానుడి ప్రతాపం తగ్గలేదు. ఈనెలలోనే వర్షాలు కూడా పడ్డాయి. వాతావరణం మాత్రం చల్లబడలేదు. 40 డిగ్రీలకుపైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. వడగాల్పుల తీవ్రత తగ్గలేదు. జనం తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. వృద్ధులు రాలిపోతున్నారు. చిన్నారులు ఎండలకు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటలకే ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుంది. చిరువ్యాపారులు చితికిపోతున్నారు. ఇక ఎండల దెబ్బకు ఏసీలు వాడకం పెరిగింది. పగలూ రాత్రి తేడా లేకుండా ఏసీలు వాడకంతో కరెంటు బిల్లులు రెట్టింపయ్యాయి. ఏసీలు ధరలు అందుబాటులో ఉన్నందున దిగువ మధ్యతరగతి వర్గాలతో పాటు ఓ స్థాయి సామాన్య కుటుంబాల్లోనూ ఏసీలు వాడకం పెరిగింది. ఇపుడు బిల్లులు చూసి లబోదిబోమనాల్సి వస్తోంది.

ఉద్యోగ సంఘాల నేతలు సిఎం జగన్ కలిశారు. నిన్నటి వరకూ తమ సమస్యల కోసం సిఎం జగన్‌పైనే పోరాటం చేశారు. ఉద్యోగులపోరాటాన్ని ప్రభుత్వం అణచివేసింది. కదలకుండా కేసులు పెట్టారు. ముందస్తుగా నోటీసులు అందుకున్నారు. ఇదంతా క్షేత్రస్థాయిలో ఉద్యోగకార్మికులు ఎదుర్కొన్న పరిస్థితి. అయితే నేతలు మాత్రం ఇలాంటి ఇబ్బందులను ఎదుర్కోలేదు. ఇప్పుడు హఠాత్తుగా సిఎం జగన్‌ను కలిసి ఆయనే సిగ్గుపడేలా పొగడ్తలతో ముంచెత్తారు. ఈ పొగడ్తలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఉద్యోగుల పట్ల జనంలో ఎగతాలిగా చర్చ సాగుతోంది. కృతజ్ఞతలు చెప్పే తీరు ఇదేనా? అంటూ ప్రశ్నిస్తున్నారు. ఏదైనా హద్దు దాటనంత వరకే హుందాగా ఉంటుందనే విషయాన్ని ఇప్పుడు ఉద్యోగసంఘాల నేతలు గుర్తించాలి.